# మాలకొండకు పోటెత్తిన భక్త జనం



**వలేటివారిపాలెం మే 6 ప్రభాతవార్త,** మాలకొండస్వామి జయంతి ఉత్సవాన్ని శనివారం మాలకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలకుచెందిన భక్తులుతోపాటు ఇతర రాష్ట్రాలలో స్థిరపడిన తెలుగు ప్రజలు సైతం మాలకొండను సందర్శించి పూజాకార్యక్రమలు నిర్వహించారు. శాసనమండలి సభ్యులు తూమాటా మాధవరావు, టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి



రాజేష్‌తోపాటు సుమారు 60వేలమంది దాకా భక్తులు స్వామివారిని దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. దీంతో మాలకొండ గోవిందనామస్మరణతో మార్మోగింది. భక్తుల దర్శన ఏర్పాట్లులో అధికారులు ముందుస్తు చర్యలు ఫలించాయి. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ఉదయం 5గం॥నుంచి సాయంకాలం 6గం॥ల వరకు భక్తులు స్వామివారిని దర్శించారు. ఆలయ ప్రాంగణం గాల్వెన్ షెడ్స్, షామియానాలతో చలవపందిరిలతో నిండిపోయింది. రద్దీ దృష్ట్యా భక్తులు ఆలయ ప్రాంగణంలోనే కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మజ్జిగ, మంచినీరు, ఉచిత భోజన సదుపాయం దండిగా కల్పించారు. బొట్లగూడూరుకు చెందిన మాతృశ్రీ స్వయం సహాయక సంస్థ భక్తులకు మజ్జిగ సదుపాయం కల్పించారు. ఆలయ కమీషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు సేవకులు చిత్తశుద్ధితో పనిచేశారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నదానమండపానికి హాజరుకావడంతో సకాలంలో వడ్డించు నిమిత్తం భఫే సిస్టం అమలు చేశారు. మండల వైసీపీ నేతలు అనుమోలు వెంకటేశ్వర్లు, పరిటాల వీరాస్వామి, రోళ్లపాడు కృష్ణారెడ్డి, డేగా బుజ్జిల తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

**ఆదాయం రూ.17.8లక్షలు:**

స్వామివారికి జయంతి సందర్భంగా శనివారం సుమారు రూ.17.8లక్షల ఆదాయం సమకూరింది. అన్నదాన విరాళానికి రూ.8లక్షలకి పైగా భక్తులు సమర్పించారు. ప్రత్యేకదర్శనం ద్వారా రూ.4,75,900లు, పూజలవలన రూ.40,620లు, తలనీలాలు టికెట్ల వలన రూ.87,100లు, లడ్డు అమ్మకం వలన రూ..2,78,880లు, ఇతరవిరాళాల వలన రూ40,732లు ఇతరత్రాలు కలిసి రూ.17,79,350లు భక్తులు సమర్పించారు.

**అధికారులుకు ప్రశంసలు:**

అధికారుల ముందుస్తు జాగ్రర్తలను పలువురు ప్రశంసించారు. దర్శనం విషయంలోనూ, అన్నదాన విషయంలోనూ సా న్ననాలవిషయంలోనూ భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు ఎదురకాలేదు. మజ్జిగ, మంచినీరు తదితర వసతులు కల్పించడంలో అధికారులు కృతకృత్యులయ్యారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. కందుకూరు డీఎస్పీ ఆధ్వర్యలో 10మంది ఎస్సైలు, 100మంది కానిస్టేబుళ్లు, మహిళాపోలీసులు విధుల్లో పాల్గొన్నట్లు స్థానిక ఎస్సై మహేంద్రనాయక్ తెలిపారు. ప్రధానంగా ఆలయ పరిసరాలలోని ప్రతికదలికను నిఘా కెమెరాలతో పెద్ద పెద్ద స్క్రీన్‌లపై డిస్ ప్లే చేయించారు. దీంతో ఆలయ పరిధిలోని 413ఎకరాలలో ఎక్కడ ఏం జరుగుతుందనేది భక్తులు స్క్రీన్‌పై చూడడం జరిగింది. దీంతో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘఠనలుకు తావులేకుండా పోయింది. ఒంగోలు ఎంపీ శ్రీనివాసరెడ్డి కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం ప్రయాణికులుకు ఎంతో ఊరట కలి ్పంచింది. ఈ విషయమై ఏసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అంతా మాలకొండస్వామి దయ అన్నారు.

## పంటభీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది



**నెల్లూరు సిటీ,మే6,ప్రభాతవార్త** రైతులు చెల్లించాల్సిన పంటల భీమా మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాటా ్లడుతూ అకాల వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న రైతులను రెచ్చగొట్టాలని చంద్రబాబు ప్రయత్నించి విఫలమైయ్యారన్నారు. లబ్ధిపొందిన రైతులు అబద్ధాలు చెప్పలేకపోతున్నారన్నారు. 2022-23 రబీసీజన్‌ల్ ఉచిత పంటల భీమా వివరాలు జీవో నెం66,77లు జారీ చేశామని తెలిపారు. బస్తా ధాన్యానికి 600రూపాయలు నష్టపోతున్నారని చంద్రబాబు అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. రైతాంగం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో ఉన్న వ్యవసాయ శాఖమంత్రి మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. తానుమంత్రి అయ్యాక ధానాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు ఫోటో షూట్స్ కోసం రైతులను కలుస్తున్నారని ఎద్దేవా చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామ న్నారు. మార్గదర్శకాలను పక్కన పెట్టి ఆఫ్ లైన్‌లో ధాన్యాన్ని కొంటున్నామన్నారు.

## దివ్యాంగులకు రైల్వేశాఖ సహకారం ఎపుడు వుంటుంది



**బిట్రగుంట,మే6,ప్రభాతవార్త:** దివ్యాంగులకు రైల్వే సహాయసహకారాలు ఎల్లప్పుడు అందుబాటులో వుంటాయని విజయవాడ డివిజనల్ సీనియర్ డి.పి.ఒ బాలమురళీధర్ చెప్పారు. బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో శనివారం వికలాంగుల హక్కుల జిల్లాకార్యవర్గపు సభ్యులు యు.రవి, సామాజిక కార్యకర్త టి.ప్రేమనాద్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగులకు రైల్లో ప్రయాణించాలంటే రాయితి దృవీకరణపత్రం బుకింగ్ కార్యాలయంలో అందిస్తే సరిపోతుందన్నారు. ఇంకా దివ్యాంగులకు రైల్వేస్టేషన్‌లలో షాపుల ఏర్పాటుకు తగు ప్రతిపాదనలతో వస్తే పరిశీలించడం జరుగుతుందన్నారు. అంతకుముందు వికాలాంగుల హక్కుల జిల్ల కార్యవర్గసభ్యుడు రవి, సామాజిక కార్యకర్త ప్రేమనాద్ సమకూర్చిన నాలుగు వీల్‌చైర్లను, దుప్పట్లు ఆయన పంపిణిచేశారు. ఈకార్యక్రమంలో అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకటరావు పలు సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈకార్యక్రమంలో కావలి, బోగోలుకు చెందిన పలు స్వశ్చందసంస్తల ప్రతినిదులు పాల్గొన్నారు.

## వైభవంగా ఊంజల్ సేవ



**బిట్రగుంట,మే6,ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్తానంలో శనివారం రాత్రి సహస్రదీపాలంకరణ ఊంజలసేవ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జిల్ల నలుమూలలనుంచి పలువురు భక్తులు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాల్ని స్వీకరించారు.




## వాకింగ్ చేస్తున్న వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

**కావలి, మే 6 ప్రభాతవార్త** కావలి పట్టణ ఉదయగిరి రోడ్డులోని టు టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో వున్న మున్సిపల్ మినీ స్టేడియంలో శనివారం తెల్లవారుజామున ఉదయపు నడక నడస్తున్న బలిజేపల్లి మాలకొండయ్యపై గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు రాడ్లతో దాడి చేసి పరారయ్యారు. ఈ దాడిలో గాయపడ్డ మాలకొండయ్య కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందాడు. ఈ వార్త దావాలనంలా వ్యాపించడంతో ఉదయాన్నే నడిచే వారు భయకంపితులవుతున్నారు. కావలి పోలీసులు సంఘవిద్రోహశక్తుల ఆటలు కట్టించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే వైసీపీ లక్ష్యం




**ముత్తుకూరు,మే6,ప్రభాతవార్త** అభివృద్ధి సంక్షేమం వైసీపీ లక్ష్యమని మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో రెండవరోజు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కావాలి హరిజనవాడ నుండి అర్కాట్ పాలెం రామ్‌నగర్, గోపాలపురం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సీఎం చేస్తున్న అభివృద్ధికి బ్రహ్మరథం వ డుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు అమరావతి చేసింది ఏమిలేదని, అక్కడ తన భూములు ఉన్నాయి కాబట్టి అమరావతి జై కొడుతున్నారన్నారు. అభివృద్ధి అంటే వైసీపీకే సాధ్యమని మరొకరి సాధ్యం కాదన్నారు. మత్స్యకారేతర ప్యాకేజీని మండలంలోని 20పంచాయతీల్లో పంపించడం జరిగిందన్నారు. 2024ఎన్నికల్లో వైసీపీ 175సీట్లు విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, ఎంపీపీ గంగవరం సుగుణ, సర్పంచ్ వజ్రవతమ్మ, ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, కృష్ణపట్నం ఎంపీటీసీ విజయలక్ష్మీదినేష్‌రాగా కోదండయ్య, వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## సియం జగన్మోహన్‌రెడ్డి రూట్‌మ్యాప్‌ను పరిశీలించిన ఎమ్మెల్సీ రఘురాం



**కావలి, మే 6 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 12వ తేదిన కావలికి విచ్చేస్తున్న సందర్భంగా శనివారం సియం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయక్ తదితర అధికారులతో ఎమ్మెల్సీ రఘురాం సియం రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. పట్టణంలోని హెలిప్యాడ్, బహిరంగ సభ స్థలాలను పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో సియం రూట్‌మ్యాప్‌పై చర్చలు జరిపారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటలు, ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు, బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. కావలి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ట్రాన్స్‌పోర్టు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,మే6,ప్రభాతవార్త** నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక పడారుపల్లి, సందరయ్యకాలనీ, దండోరాకాలనీ, 23/1, 23/2, 23/3 సచివాలయాలను కమిషనర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని ఇన్స్‌ఫెక్షన్ రిజిష్టర్, నోటీసుబోర్డు, హాజరు రిజిష్టర్, స్పందన రిజిష్టర్లతోపాటు వివిధ సంక్షేమ పథకాల రిజిష్టర్లు పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై నేరుగా సూచనలు పొందాలని సూచించారు. ఎస్‌డిజి సర్వే, భూహక్కు సర్వే, ఎపిసేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా ఆస్థిపన్ను, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్ధేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో వస్తున్న విజ్ఞాపనలను పరిష్కరించేందుకు సంబంధిత విభాగం ఉన్నతాధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని కమిషనర్ సూచించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల నిరా ్మణ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సచివాయానికి సంబంధించిన అన్ని రకాల రికార్డులను జాగ్రత్తగా పదిలపరచాలని, ఔట్‌డోర్ బాధ్యతల వివరాలను మూమెంట్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కమిషనర్ సూచించారు.

## లోకోస్ యాప్‌లో అసత్య సమాచారాన్ని నమోదు చేయరాదు




**కావలి రూరల్, మే 6 ప్రభాతవార్త** లోకోస్ యాప్‌లో ఎవరు కూడా అసత్య సమాచారాన్ని నమోదు చేయకూడదని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివరెడ్డి తెలిపారు. కావలి మండల పరిషత్ ఆవరణలోని మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం లోకోస్ యాప్‌పై గ్రామస్థాయి వివోఎలకు, సంఘబంధం అధ్యక్షరాళ్ళకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిధిగా డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క సమాచారాన్ని లోకోస్ యాప్‌లో ఎటువంటి తప్పులు లేకుండా నిష్పక్షపాతంగా నమోదు చేయాలన్నారు. అసత్య సమాచారాన్ని నమోదు చేయడం వల్ల ప్రజలు భవిష్యత్‌లో ఎన్నో ఇబ్బందులు పడతారన్నారు. దీనివల్ల ఇబ్బంది పడేది మీరేనని చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. దేశంలో ఎక్కడ జరిగినా సమాచారాన్ని మనం తెలుసుకోవాలంటే లోకోస్ యాప్‌లో సరైన సమాచారాన్ని పొందుపర్చాలన్నారు. మీకు ఒక అవగాహన రావడానికి లోకోస్‌యాప్ డెమో మాత్రమే జరుగుతుందని మే 16వ తేది నుండి లైవ్ యాప్ ద్వారా వస్తుందన్నారు. సభ్యుల సమాచారాన్ని, గ్రూపుల సమాచారాన్ని నమోదు తప్పులు లేకుండా చేయాల్సిన బాధ్యత వివోఎలపై వుందన్నారు. వివోఎల సమాచారాన్ని సిసిలు పర్యవేక్షిస్తుంటారన్నారు. పొదుపు గ్రూపులకు దగ్గరగా వుండేది మీరు కాబట్టి తప్పులు నమోదు చేస్తే దాని బాధ్యత కూడా మీరే వహించాల్సి వుంటుందన్నారు. ఈ నమోదు కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్‌రావు, ఎపియం కాంతారావు, సిసిలు, వివోఎలు, సంఘ బంధాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహుని వసంతోత్సవాలు..చక్రస్నానం





**పెంచలకోన(రాపూరు), మే06 ప్రభాతవార్త** పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా శనివారం స్వామి వారికి వసంతోత్సవాలు, చక్రస్నానం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం 7.30 గంటకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పసుపు, కుంకుమ, చందనం, కలిపిన రంగు నీటిని వసంతోత్సవాలుగా అర్చక స్వాములు ఉత్సవ మూర్తులకు పోశారు. అనంతరం స్వాములు, ఆలయ సిబ్బంది, ఛైర్మన్, భక్తులు ఒకరిపై ఒకరు వసంతాలు పోసుకుంటూ వేడుకగా వసంతోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. దీంతో పాటు అలయ ఛైర్మన్, ఇఒ, పాలకమండలి సభ్యులు అర్చక స్వాములు గిరిజన వాయిద్యాలకు అనుగుణంగా అడుగులు వేస్తు నాట్యం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ వసంతోత్సవాల కార్యక్రమంలో పాల్గొని ఆనంద పారవశ్యాన్ని పొందారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను, స్వామి వారి చక్రతళ్వార్‌ను, పల్లకిపై వుంచి స్వామి వారి పుష్కరిణి మద్యలో వున్న మండపంలో వుంచి, పాలు, పెరుగు, నెయ్యి, తేనే, కొబ్బరి నీరు, పసువు, కుంకుమ, చందనం, పలురకాలైన సుగంధ ద్రవ్యాలు, పండల్ల రసాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామి వారి చక్రతళ్వార్‌కు స్వామి వారి పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించారు. చక్రస్నానం సందర్భంగా ఆలయ ఛైర్మన్, ఇఒలు, ప్రధానార్చకులు, అర్చక స్వాములు, పెద్ద ఎత్తున భక్తులు పుష్కరిణిలో చక్రతళ్వార్‌తో పాటు చక్రస్నానాలు ఆచరించారు. ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇఒ కోవూరు జనార్ధన్ రెడ్డి, ప్రధానార్చకులు సీతారామయ్య స్వామి, పెంచలయ్య, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోధ్ స్వామి, వేదపండితులు త్రినాధ్ స్వామి, నాగరాజు స్వామి, తిరుమల.తిరుపతి దేవస్థానం వేదపాఠశాల పండితులు, పాల్గొన్నారు.

**ఆదిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్లతో తెప్పపై నృసింహుని విహారం**

శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో కలసి పుష్కరణిలో తెప్పపై విహరించారు. ఇందులో బాగంగా కోనలోని స్వామి వారి పుష్కరిణిలో దేవస్థానం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పకు, పలురకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకర నిర్వహించి, రంగు, రంగుల విద్యుత్ దీపాలతో ఆలంకరింప చేశారు. ఈ తెప్పపై



స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వుంచి తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తెప్పోత్సవాన్ని తిలకించేందుకు పుష్కరిణి చుట్టూ భక్తులు చేరి గోవింద నామస్మరణలతో తెప్పోత్సవాన్ని తిలకించారు. రాత్రి 9 గంటలకు స్వామి వారిని అశ్వ వాహనంపై వుంచి కోనలోని మాఢ వీధులలో క్షేత్రోత్సవం నిర్వహించారు.

**ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు**

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా బ్రహ్మోత్సవాలు జరిపించాలని, దీంతో పాటుముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ధ్వజస్థంబంపై ఎగుర వేసిన గరుత్మంతుని చిత్రపఠాన్ని ధ్వజావరోహణచేసే కార్యక్రమం రాత్రి 11 గంటలకు వేదపండితులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. దీంతో స్వామి వారికినిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసాయి.



## ఫీల్డ్ అసిసెంట్లతో సమావేశం



**సీతారామపురం మే 6 ప్రభాతవార్త:** సీతారామపురం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధీహామి పథకంకింద కూలీలకు సుమారు 2 లక్షలా 6 వందల పనిదినాలను కల్పించాలని ద్వామా ఏపిడి గాయిత్రిదేవి సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఉపాధీహామి కార్యాలయం నందు సిబ్బందితో ఆమె సమావేశమై సిబ్బందికి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒఆర్ఎస్ ప్యాకిట్లు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి వంద రోజుల పనిదినాలను పనిచేసిన కూలీలకు 250 నుండి 272 రూపాయాలు రోజుకు వస్తుందని అవగాహన కల్పించిన పనులను కల్పించాలని అన్నారు. హార్టికల్చర్ పరిధిలో నాలుగున్నార ఎకరాల లక్ష్యాన్ని ఇచ్చారని మండలంలో రైతుల నుండి అంతకంటే ఎక్కువ ఎకరాలలో హార్టికల్చర్ పనులు చేసుకునేలా రైతులను ప్రోత్సహించి హార్టికల్చర్ వైపు పనులను చేపట్టాలని అన్నారు.వేసవి కాలం కావడంతో పనిప్రదేశాలలో షెల్టర్ ,త్రాగునీరు, ఒఆర్‌స్ ప్యాకిట్లు దగ్గర ఉంచుకొని కనీస అవసరాలను కల్పించాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఏపిఒ సుభాషిణి,ఇసి సువార్తయ్య, సిఒ నౌషద్,వినయ్,టిఎ రంగనాద్‌లు,డిఎప్‌టి హరిబాబు, ఫీల్డ్ అసిసె ంట్లు పాల్గొన్నారు.

## 10వతరగతి పరిక్షా ఫలితాల్లో మండల విజేతగా నిలిచిన రవి హైస్కూల్



**వింజమూరు, మే6ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో ని రవి హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతిపరిక్షా ఫలితాల్లో విజయదుందుభి మ్రోగించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. పాఠశాలకు చెందిన ఎస్.మోక్షజ్ఞ 593మార్కులు సాధించింది . ఈసంవత్సరం ఏప్రిల్‌లో జరిగిన 10వ తరగతి పరిక్షలకు హైస్కూల్ నుంచి 32మంది విద్యార్థులు హాజరు కాగా 32మంది ఉత్తీర్ణులయ్యారు. 18మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారు. 8మంది విద్యార్థులు 550మార్కులు పైగా మార్కులు సాధించారు. వై.నేహలత 583మార్కులతో పాఠశాల ద్వితీయస్థానం సాధించగా ఆర్.జయప్రకాష్ 583మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచాడు. విజేత అయిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసులు, మహేష్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## 10వ తరగతి పరిక్షల్లో 100శాతం ఉత్తీర్ణత ఇన్‌ఫాంట్ జీసెస్ హైస్కూల్



**వింజమూరు, మే6ప్రభాతవార్త:** వింజమూరులోని ఇన్‌ఫాంట్ జీసెస్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. శనివారం విడుదల చేసిన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో పాఠశాలకు చెందిన సంగన వెంకటనందకిషోర్ 583మార్కులు సాధించాడు. పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కరస్పాండెంట్ ఎస్.ఐజాక్, ప్రధానోపాధ్యాయులు నాగభూషణం లు అభినందించారు.

## నేతాజీ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ



**వింజమూరు, మే6ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలో ని శ్రీనేతాజీ వికాస్ హైస్కూల్ విద్యార్థిని మంచాల వెంకటపావని శనివారం విడుదలైన 10వతరగతి పరిక్షా ఫలితాల్లో 584మార్కులు సాధించింది. ఈపాఠశాలలో 93శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కరస్పాండెంట్ కె.వి.రత్నం , ఉపాధ్యాయులు అభినందించారు .

## ప్రతి ఒక్కరికీ క్రీడాస్ఫూర్తి తప్పనిసరి



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :**క్రీడలు నాయకత్వ లక్షణాలను, నిర్వహణ సామర్థ్యాన్ని , క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని, విద్యపై ఏకాగ్రతను పెంచుకోవాలని క్రీడలు దోహదం చేస్తాయని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. . కోవూరులోని చర్చిరోడ్డు ప్రాంతంలో శనివారం శ్యామ్ బాబు మెమోరియల్ జిల్లా స్థాయ చెడుగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నెల్లూరు జిల్లా క్రీడలకు పుట్టినిల్లు అని అనేక మంది క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొంది ఉన్నారన్నారు. ఇప్పటికే చెడుగుడు, కబడ్డీ క్రీడలకు నెల్లూరు జిల్లా అంటేనే రాష్ట్రస్థాయిలో మంచిపేరు ఉందన్నారు. ఇటువంటి పోటీలను తరచుగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రధానంగా ఇటువంటి క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయన్నారు.ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని ముఖ్యంగా ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లవకుమార్ మాట్లాడుతూ ఇటువంటి పోటీలను క్రమం తప్పకుండా నిర్వాహకులు నిర్వహిస్తూనే ఉన్నారన్నారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు కూడా ఎంతగానో ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సన్ని, గిరి, నాని, తదితరులు ప్రసంగించారు. అనంతరం ఈ పోటీలను ప్రారంభించి తొలి మ్యాచ్‌ను వీక్షించారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ. 15 వేలు, ద్వితీయ బహుమతి రూ. 10 వేలు, తృతీయ బహుమతి 7 వేలు, నాల్గవ బహుమతి 5 వేలు, ఐదవ బహుమతి 3 వేలు గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో మంచి ప్రతి భ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ అఫెన్స్, బెస్ట్ డిఫెన్స్, బెస్ట్ ఆల్‌రౌండర్ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

## 10 ఫలితాల్లో నారాయణ విజయకేతనం



**నెల్లూరు,మే6 ప్రభాతవార్త-విద్య:** శనివారం విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక రమేష్‌రెడ్డి నగర్‌లోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు నూటికి నూరుశాతం ఉతీర్ణత సాధించి ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు స్థానిక పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జిఎం విజయభాస్కర్‌రెడ్డి 590మార్కులు సాధించిన విద్యార్థి సాన్వి ని అభినందిచి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజిఎం రమణారెడ్డి, కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ కీర్తి, వైస్ ప్రిన్సిపాల్ మోహన్, అడకమిక్ డీన్ యుగంధర్, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో ప్రజల్ని పట్టించుకున్న నాధుడే కరవయ్యారు



**కావలి, మే 6 ప్రభాతవార్త:** జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైనా ప్రజల్ని వైసిపి నాయకులు పట్టించుకున్న పాపానపోలేదని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు దుయ్యబట్టారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 1వ వార్డు మద్దూరుపాడు ఎస్సీ కాలనీలో శనివారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో మాలేపాటి చేపట్టారు. ఇంటింటికి తిరిగి టిడిపి కరపత్రాలను పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల సమక్షంలో మాట్లాడారు. పాలించే వారు ప్రజల్లో వుండాలని, ప్యాలెస్‌లో కూర్చుంటే ప్రజల సమస్యలు ఎలా తెలుస్తాయని ఎద్దేవ చేశారు. వైసిపి నాలుగేళ్ళ పాలనలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు. ఇసుక, గ్రావెల్ తదితర మాఫియాలలో వైసిపి నేతలు మునిగి తేలుతున్నారని ఈ కాలనీ సమస్యలు పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో సైకో జగన్‌రెడ్డి పాలన పోవాలని,చంద్రబాబునాయుడు సైకిల్ పాలన రావాలని ప్రజలకు తెలియజేశారు. గత టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధే తప్ప వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు.ఈ కాలనీలో వీధి దీపాలు కూడా లేవన్నారు. ఎస్సీ కాలనీలంటే ఇంత చులకనా అంటూ వైసిపి నేతల తీరుపై ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలేపాటితో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ కొండా వెంకట్రావు, మంచాల ప్రసాద్, వార్డు నాయకులు వెంకటేశ్వర్లు, పులిమెట్ల సుబ్రమణ్యం, రాధమ్మ, నలమోతు శ్రీనివాసులు, హరీష్, సూరి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వతరగతిలో 80శాతం ఉత్తీర్ణత 353 మందికి 282 మంది పాస్



**వలేటివారిపాలెం మే 2 , ప్రభాతవార్త:** వలేటివారిపాలెం మండలంలో ఈ ఏడాది నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో 80శాతం ఉత్తీర్ణత సాధించారు.మండలంలో 6ప్రభుత్వ పాఠశాలలు 1 ప్రైవేటు పాఠశాల మొత్తం 7 ఉన్నతపాఠశాలల నుంచి 353 మంది పరీక్షకు హాజరవగా 282మంది పాసైనారు.పోకూరులోని సాయి సిద్దార్ధ ప్రైవేటు స్కూలు విద్యార్థులు 60మంది హాజరై అందరూ పాసయ్యారు.ఇందులో ఎన్.మహలక్ష్మి, బి.తేజస్వని అనే విద్యార్థినిలు 582మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు.శాఖవరంలో 16మంది హాజరై అందరూ పాసైనారు. ఇందులో వై.శ్రీకాంత్ 529 మార్కులుతో ప్రథమ స్థానం పొందారు.పోకూరు స్కూలు నుంచి 36 మందికి 33మంది పాసైనారు.ఇందులో పి.పద్మజ 575మార్కులుతో స్కూలు ఫస్ట్ వచ్చారు.నలదలపూరులో 35మందికి 34మంది పాసయ్యారు.నవులూరి అక్షయ 558మారు కులుతో ప్రథమస్థానం పొందారు.ఇకపోతే చుండి మోడల్‌స్కూలులో 76మందికి 61మంది పాసయ్యారు.554మార్కులుతో పెగడా మహలక్ష్మి ప్రథమస్థానం పొందారు.కస్తూరిబా విద్యాలయంలో 39మందికి 31మంది పాసయ్యారు.ఎం.అమృత 509మార్కులు సాధించారు. ఇక పోతే వలేటివారిపాలెం హైస్కూలు నుంచి 91మందికి గానూ 47మంది ఉత్తీర్ణత సాధించారు. కేవలం 51శాతంతో సరిపెట్టుకున్నారు.ఇక్కడ ఇ.ఐశ్వర్య 522మార్కులుతో పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచారు.మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈవో రవికుమార్‌తోపాటు మోడల్ స్కూలు ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వరన్, కస్తూరిభా విద్యాలయం ప్రత్యేక అధికారి గోవర్ధిని, నలదలపూరు, పోకూరు, శాఖవరం, వలేటివారిపాలెం హెడ్మాష్టర్స్ ఎం.నరసింహారావు, చావలి పద్మజ, ప్రసాద్, కమల్‌కుమార్‌లతోపాటు ఆయా పాఠశాలల కమిటీచైర్మన్‌లు అభినందించారు.సాయిసిద్దార్ధ స్కూలు కరస్పాండెంటు మాధవరావు మాట్లాడుతూ తమ పాఠశాల సిబ్బందికి విద్యార్థుల కృషిఫలితంగా ఈ విజయం లభించిందన్నారు.

## మాలకొండలో ఎమ్మెల్యే తూమాటి

**వలేటివారిపాలెం మే 6, ప్రభాతవార్త:** మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని శనివారం శాసనమండలి ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల సభ్యులు తూమాటి మాధవరావు సతీవసతమేతంగా సందర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ఆలయప్రధాన అర్చకులు గౌరీశంకర్,నరసింహాచార్యులు ఆయనచే స్వామివారికి వేదమంత్రాల మద్య ప్రత్యేక పూజలు చేయించారు.ఈ సందర్భంగా తూమాటి మాట్లాడుతూ మాలకొండస్వామి మహిమాన్వితుడన్నారు. చిత్తశుద్ధి, భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్‌పై అవగాహన కార్యక్రమం



**అల్లూరు, మే 6 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జలజీవన్ మిషన్‌పై అవగా హన కార్యక్రమాన్ని అధికారు లతో ఎంపిడివో శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగంలో భాగం గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయు క్తంగా నిర్వహిస్తున్న జలజీవన్ మిషన్ కార్యక్రమం ఉద్దేశం ఇంటింటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని అధికారులకు జలజీవన్ మిషన్ విభాగం వారు మంచినీటిని శుద్ధి చేసేందుకు ఎన్ని రకాలుగా శుద్ధి చేసే కార్యక్రమాన్ని సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అదే విధంగా వేసవిలో మంచినీటి కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమస్య వున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూకు జలజీవన్ మిషన్ విభాగం వారు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రంగస్వామి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ,జెడ్పీటీసీ వేణమ్మ, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర,సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో అల్లూరు మండలంలో మెరుగైన ఫలితాలు



**అల్లూరు, మే 6 ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాలలో అల్లూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 600 మార్కులకు గాను 516 మార్కులు పాలేటి కైవల్య సాధించింది. ప్రైవేట్ పాఠశాలలో నార్తు మోపూరులోని శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు సి.హెచ్.ఆదిత్య 579 మార్కులు సాధించాడు. 550 మార్కులు 8 మంది సాధించారని, 500 మార్కులు 20 మంది విద్యార్థులు సాధించారని శ్రీ చైతన్య స్కూలు కరస్పాండెంట్ కె.శివకుమార్ మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న జడ్‌పి ఛైర్మన్ అరుణమ్మ



**పెంచలకోన(రాపూరు),మే06ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం నెల్లూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మ దర్శించుకున్నారు. కోనకు వచ్చిన జడ్‌పి ఛైర్మన్ అరుణమ్మకు ఆలయ ఛైర్మన్‌చెన్ను తిరిపాల్ రెడ్డి సాధరంగా స్వాగతం పలికారు. ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేశారు.ఆలయ ఇఓ కె జనార్ధన్ రెడ్డి, ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిలు స్వామి వారి చిత్రపటాన్ని, తీర్ధ ప్రసాదాలను ఆమెకు ఆందజేశారు.

## ఉత్తమ పలితాలు సాధించిన జిపి నరసింహం ఇంగ్లీషు మీడియం



**రాపూరు,మే06ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరులో వున్న జి.పి నరసింహం ఇంగ్లీషు మీడియం పాఠశాల పదవ తరగతి పలితాలలోఉత్తమ పలితాలు సాదించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. పదవ తరగతి పలితాలలో పాఠశాలకు చెందినఎస్‌కె యాస్మిన్ 576 మార్కులు, ఎస్‌డి సుమయ 576 మార్కులు సాదించి మండలంలో ప్రథమ స్ధానంలో నిలిచారన్నారు.దీంతోపాటు 18 మంది విద్యార్ధులు 400 మార్కులు పైగా సాధించిట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ బొలిగర్ల శివ కుమార్,ప్రధానోపాధ్యాయులు బిల్లు చెంచురత్నం ప్రసాద్ తదితరులున్నారు.

## 576 మార్కులతో ప్రథమ స్ధానంలో యం.మహితా



**రాపూరు,మే06ప్రభాతవార్త:** పదవ తరగతి పరిక్షా పలితాలలో రాపూరులోని మాధవా ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన యం.మహితా576 మార్కులతో మండలంలో ప్రథమ స్ధానం సాదించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. దీంతో పాటుమండల ద్వితియ స్ధానంలో అఖిల్ అహమద్ 564 మార్కులు సాధించనట్లు తెలిపారు. వీరితో పాటు 500 మార్కులకుపైగా 6 మంది విద్యార్ధులు, 400 కు పైగా మార్కులతో 9 మంది విద్యార్ధులు విజయం సాధించి మండలంలో ప్రధమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

## 2023 యస్.యస్‌సి పరిక్షా ఫలితాల్లో ఆదాని విద్యామందిర్ విద్యార్థులు విజయభేరి

**ముత్తుకూరు,మే6,ప్రభాతవార్త:** శనివారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఆదాని విద్యామందిర్ విద్యార్థులు విజయ ధుందుభీమోగించారు.పరీక్షల్లో పాఠశాల నుండి ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ స్థానాలు సాధించడంతో పాటు ముత్తుకూరు మండంలోనే అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంచి ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులకు ఆదాని ఫౌండేషన్ సైట్ హెడ్ రాజేష్‌రంజన్ అభినందించారు.

## 20వ తేదీన జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశాలు

**నెల్లూరు అర్బన్,మే6,ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 20వ తేదీన ఉదయం10గంటలకు కొత్త జడ్పీ సమావేశ మందిరంలో జరుగుతుందని జెడ్పి సీఈవో బి.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ సభ్యులు శాశ్వత ఆహ్వానితులు మరియు ప్రత్యేక ఆహ్వానితులు జిల్లా పరిధిలోగల ప్రజల సమస్యలు పరిష్కారానికి మౌళిక అవస్థలు సమకూర్చుటకు జిల్లా అభివృద్ధికి సాధారణసర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి జిల్లా అధికారుల అమలుచేస్తున్న పథకాల అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టడంగాను సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి జడ్పీ సభ్యులు శాశ్వత ఆహ్వానితులు జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

## సీఎం జగన్ పాలన పట్ల ప్రజల సంతృప్తి



**నెల్లూరు సిటీ,మే6,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నెల్లూరు ఎంపీ రూరల్ నియోజకవర్గ ఇంచార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.రూరల్ 23వ డివిజన్ కళ్యాణినగర్‌లో కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి(ఒరిస్సా) ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి,దిగువ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే ప్రాంతంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాల పంపిణీ సక్రమంగా జరుగుతోందని తెలిపారు.ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది వెంటనే పరిష్కరిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానికులు కాలువలు,రోడ్లు తదితర సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురావడంతో పరిష్కరిస్తామనిహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విజయడైరీ ఛైర్మన్ రంగారెడ్డి,డిసిసిబి మాజీ ఛైర్మన్ విజయకుమార్‌రెడ్డి,పాతపాటి పుల్లారెడ్డి,కార్పొరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, హరిబాబుయాదవ్ ,మొయిళ్ళ సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలకు పలువురు సంఘీభావం



**నెల్లూరుటౌన్,మే06ప్రభాతవార్త:** మద్యపానం నిషేధం మత్తుపదార్ధాల నిషేధం ప్రభుత్వాలు పూర్తిగా విధించినప్పుడే ప్రజలు సుఖంగా ఉండాలనిడిమాండ్ చేస్తూ గాంధీ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపక నిర్వాహక అధ్యక్షులు ఆర్.ఆర్.గాంధీ రాజన్ నెల్లూరులోనిగాంధీ బోమ్మ సమీపంలో చేపట్టిన రిలే నిరాహార ధీక్షలు శనివారం రెండవ రోజుకు చెరుకున్నాయి. ఈ దీక్షలకు పలువురునుంచి సంఘీభావం లభించడం పట్ల గాంధీ రాజ్యం హార్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరోచేస్తారు అని ఎదురుచుడటం కంటే తామే ముందుకు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమన్నారు.చీకటి ఉండి వెలుతురుకో కల నుంచి నిజానికి మరణం నుండి అమరత్వానికి అని చెప్పిన గాంధీ గారి మాటలను మనం మరిచిపోతున్నామని,ఓటు అనే అయుధాన్ని చేతికిచ్చాను దాన్ని సరిగా ఉపయోగించి రాజుగా బ్రతుకుతారో లేదు అమ్మకోని బానిసగా బ్రతుకుతారో అధి మీ చేతులోనే వుంది అన్న డా.బి.ఆర్ అంబేద్కర్ గారి మాటలు ఆయన గుర్తు చేశారు.

## 10వ తరగతిలో టైలర్ కుమార్తె మాధురి 591 మార్కులు



**కావలి, మే 6 ప్రభాతవార్త:** కావలి పట్టణానికి చెందిన వైఎస్ ట్రైలర్ శ్రీహరి కుమార్తె వై.రూపమాధురి 10వ తరగతి ఫలితాలలో 591/600 మార్కులు సాధించి పలువురి ప్రశంసలు అందుకొంది. కావలి పట్టణ రావూస్ కాంప్లెక్స్‌లో టైలర్ షాపు నిర్వహిస్తున్న శ్రీహరి కుమార్తె రూపమాధురి అత్యధిక మార్కులు సాధించడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండాపోయింది. కావలి పట్టణం పాతవూరులోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న రూపమాధురి 10వ తరగతి ఫలితాలలో 591 మార్కులు సాధించి పాఠశాల బావుటాను ఎగురవేసింది. పాఠశాల యాజమాన్యం అభినందనలు అందుకుంది.పట్టణంలోని పలువురు టైలర్లు, స్నేహితులు వైఎస్ టైలర్‌కు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి పలితాలలో 64.5 శాతం ఉత్తీర్ణత

**రాపూరు,మే06ప్రభాతవార్త:** రాష్ట ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పదవ తరగతి పలితాలలో రాపూరు మండలంలోని ప్రభుత్వపాఠశాలల్లో 64.5 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలు,ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, సాంఘీక సంక్షేమ శాఖ,గిరజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో మొత్తం 378 మంది పదవ తరగతి పరిక్షలు వ్రాయగా అందులో 244 మంది విద్యార్ధులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు.

## బ్రహ్మోత్సవాల తాత్కాలిక హుండీల ద్వారా రూ.24,26,782 రాబడి

**పెంచలకోన(రాపూరు),మే06ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీల ద్వారా రూ.24,26,782 రాబడి వచ్చినట్లు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.శనివారం జరిగిన హుండీల లెక్కింపు కార్యక్రమంలో మే 1వ తారీఖు నుండి మే 6వ తేది శనివారం వరకు స్వామి వారికి భక్తులుతాత్కాలిక హుండీలలో సమర్పించిన మొత్తాన్ని లెక్కించగా ఈ మొత్తం వచ్చినట్లు తెలిపారు. భక్తుల రద్దీ అధికంగావుండటంతో శాశ్వత హుండీలలోని కానుకలను లెక్కించలేదని తెలిపారు. దీంతో పాటు బంగారు ఆభరణాలు000.71.000 గ్రాములు,మిక్స్డ్ వెండి ఆభరణాలు 2 కెజీల 900 గ్రాములు, వచ్చినట్లు తెలిపారు. ఈ హుండి లెక్కింపు కార్యక్రమంలో ఆలయఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, పలువురు పాలకమండలి సభ్యులు, నెల్లూరు దేవాధాయ శాఖ నుండి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఔట్‌పోస్ట్ సిబ్బంది, అంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, తదితరులున్నారు.

## టెన్త్ ఫలితాల్లో వివేకానంద విజయభేరి



**వింజమూరు, మే6ప్రభాతవార్త:**వింజమూరులోని వివేకానంద హైస్కూల్ విద్యార్ధులు శనివారం విడుదలైన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో విజయభేరి మోగించారు. పాఠశాలకు చెందిన బోనముక్కల చరణ్ 585, భైరబోయిన సాయి యశ్వంత్ 574, పోరెడ్డి సుహిత 576మార్కులను సాధించారు.పాఠశాలకు చెందిన 16మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు. పాఠశాల నుండి 37మంది విద్యార్థులు పరిక్షలకు కాగా 36మంది ఉత్తీర్ణులయ్యారు. విజేతలైన విద్యార్థులను కరస్పాండెంట్ మద్దూరు గోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మద్దూరు శివకేశవరెడ్డి లు అభినందించారు.

## 10వ తరగతి ఫలితాల్లో సరస్వతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**వింజమూరు,మే6ప్రభాతవార్త:** వింజమూరులోని సరస్వతి హైస్కూల్ విద్యార్థులు శనివారం విడుదలైన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో విజయఢంకా మ్రోగించారు .పాఠశాలకు చెందిన రుషిత తన్మయ్ 590మార్కులు సాధించింది. పాఠశాలకు చెందిన 28మంది విద్యార్థులు పరిక్షకు హాజరు కాగా 28మంది ఉత్తీర్ణులై 100నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. 11 మంది విద్యార్థులకు 500లకు పైగా మార్కులు సాధించారు. మధుమతి 567, పి.హరిణి 561, జె.దీపక్ 545, ఎస్.నవ్య 543, ఎం.శ్రావణి 541, పి.శిరీష 532, బి.అనిత 511, డి.తరుణ్ 509, బి.కార్తీక్ 506, ఎం.ప్రణతి 506మార్కులను సాధించారు. విజేతలైన విద్యార్థులను కరస్పాండెంట్ పి.అంకిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## 10వ తరగతి ఫలితాల్లో జడ్పీహైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**వింజమూరు,మే6ప్రభాతవార్త:** వింజమూరులోని జిల్లా బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు శనివారం ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరిక్షాఫలితాల్లో అత్యధికమార్కులతో విజయదుందుభి మ్రోగించారు. పాఠశాలకు చెందిన కె.తులసీరెడ్డి 588మార్కులు, పి.నిరంజని 578, వై.నిహారిక 572, పి.నవీన్ 564, ఎల్.గుణకార్తీక్ 562, ఎం.హర్షిణి 555, జి.మహిమాన్విత 555, పి.జిత్‌సింగ్ 559, ఆర్.స్పందన 553, 500మార్కులకు పైగా 31మంది విద్యార్థులు సాధించి విజయఢంకా మ్రోగించారు. విద్యార్థుల విజయానికి కారణమైన ఉపాధ్యాయులను ,బోధనేతర సిబ్బందిని ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య అభినందించారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాలలో పాతబిట్రగుంట జెడ్పీ స్కూలుదే హవా

**బిట్రగుంట, మే 6 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంట వంటేరు చినబాబుల్‌రెడ్డి ఉన్నత పాఠశాల గత నెలలో జరిగిన పరీక్షా ఫలితాలలో తన సత్తా చాటింది. మండలంలో 1,2,3 స్థానాలు ఆ పాఠశాల విద్యార్థులే కైవసం చేసుకున్నారు. పరుసు హేమంతకుమార్ 578, అళహరి మన్మోహన్ శరత చంద్ర 577, అళహరి ప్రణతి 569 మార్కులు సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి జయంతిబాబు తెలిపారు. మండలంలో మొత్తం 333 మంది ప్రభుత్వ పాఠశాలల నుండి పరీక్షకు హాజరుకాగా వీరిలో 240 మంది ఉత్తీర్ణత సాధించి 72 శాతం ప్రగతిని సాధించారని ఆయన వివరించారు. కప్పరాళ్ళతిప్పలోని బాలికల గురుకుల పాఠశాలలో 70 శాతం మంది విద్యార్థినులు ప్రథమ స్థానంలో వుండగా, విశ్వనాధరావుపేట బాలుర ఉన్నత పాఠశాలలో 39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రైవేట్ పాఠశాలలో 154 మంది విద్యార్థులు హాజరుకాగా 135 మంది ఉత్తీర్ణులై 88 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా యంకెఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థి యం.సాయివిహార్ 566 మార్కులతో ప్రైవేట్ పాఠశాలలో ప్రధమ స్థానం సాధించాడని చెప్పారు.

## నిర్వహణ లోపంతో బియంఆర్ వాటర్ ప్లాంట్ మూత



**బిట్రగుంట, మే 6 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పకు వెళ్లే మార్గంలో బియంఆర్ వాటర్ ప్లాంట్ నిర్వహణ లోపంతో గత ఐదు రోజుల నుండి తాత్కాలికంగా మూతబడింది. మండలంలోని అన్ని గ్రామాలకు స్వచ్ఛమైన నాణ్యతా ప్రమాణాలతో కూడుకున్న మినరల్ వాటర్‌ని అందించాలనే ఉద్దేశంతో ప్రస్తుత రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు 1999 సంవత్సరంలో శాసనసభ్యుడుగా ఉన్న హయాంలో వాటర్ ప్లాంట్‌ను నెలకొల్పారు. తొలుత 20 లీటర్ల క్యాన్‌ను 2 రూపాయలకే అందించగా కాలక్రమేణా డోర్ డెలివరీ ద్వారా 20 లీటర్ల వాటర్ క్యాన్ 12 రూపాయలు చేశారు. అయితే అక్కడ సిబ్బంది నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో తరచు మోటార్లు కాలిపోయి తాగునీటి సరఫరాకు అంతరాయం కల్గింది. గత ఐదు రోజుల నుండి పూర్తిగా వాటర్‌ప్లాంట్ మూతపడటంతో ఈ ప్రాంత ప్రజలకు మినరల్ వాటర్ అందక నానా అగచాట్లకు గురవుతున్నారు. బోగోలు, విశ్వనాధరావుపేట పంచాయతీలలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా వుండటంతో కొన్ని వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలిసినప్పటికీ వాటికి నాణ్యతా ప్రమాణాలు లేకపోవడంతో అందరు బియంఆర్ వాటర్ ప్లాంట్‌పై ఆధారపడి వున్నారు. ఇకనైనా ట్రస్ట్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు దీనిపై దృష్టి సారించి నిర్వహణలో తలెత్తిన సమస్యను తొలగించి తాగునీటిని అందుబాటులోకి తేవాలని మండల ప్రజానీకం విజ్ఞప్తి చేస్తుంది.

## పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఒడుగులు



**బిట్రగుంట, మే 6 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని యంకె ఫంక్షన్ హాలులో శనివారం బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఒడుగుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు మాట్లాడతూ షమీవుల్లా మిత్ర బృందం గత నాలుగు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 17 సంవత్సరాల నుండి పేద ముస్లిం పిల్లలకు ఒడుగుల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారన్నారు. విశ్వనాధరావుపేట సర్పంచ్ గందూరు మంజుల మాట్లాడుతూ పేద ముస్లిం పిల్లలకు పోషకాహారాన్ని బియంఆర్ ట్రస్ట్ అందించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పాశం రవీంద్రబాబు, వైసిపి నేత మేకల శ్రీనివాసులు, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు ఎస్.కె.నవీద్, వార్డు సభ్యులు చిలకా జానకిరామయ్య, బొంతా సుధీర్, మైనార్టీ నేత అహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో గొట్టిగుండాల విద్యార్థి ప్రథమ స్థానం

**కొండాపురం, మే 6 ప్రభాతవార్త** 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండల స్థాయిలో గొట్టిగుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.వేణుగోపాల్ 567 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. కొండాపురం మండలంలో 9 జెడ్పీ, రెండు ప్రైవేట్ పాఠశాలల్లో 70.5 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 393 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 277 మంది పాసయ్యారు. కొండాపురం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని ఓ.నికిత 564 మార్కుల సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. ఆదర్శ పాఠశాలలో చదువుతున్న సి.హెచ్.వెంకట సాయి 555 మార్కులు దక్కించుకొని తృతీయ స్థానం సాధించాడు. ఇదిలావుండగా కొమ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 52 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 22 మంది మాత్రమే పాస్ కావడంతో మండలంలోనే అతి తక్కువ శాతం పాసైన పాఠశాలని ప్రజలు చెబుతున్నారు.

## 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో 81శాతం ఉత్తీర్ణత

**అనంతసాగరం, మే6ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలో శనివారం విడుదలైన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో 81శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి ఎం.బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ మండలంలో 10వ తరగతి పరిక్షలకు ప్రభుత్వ, ప్రవే టు పాఠశాలల విద్యార్థులు 382మందికిగాను 309మంది విద్యార్థులు ఉ త్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 295కిగాను 225 మంది, ప్రవేటు పాఠశాల విద్యార్థులు 87మందికిగాను 84మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. రేవూరు జడ్పీహైస్కూల్ 86మందికి 77, కొత్తపల్లి జడ్పీ హైస్కూల్లో 26కి 21, వెంగంపల్లి హైస్కూల్లో 10కి10మంది, అనంతసా గరం జడ్పీహైస్కూల్లో 64కి 52మంది, కామిరెడ్డిపాడు హైస్కూల్లో11కి 10మంది, చిలకలమర్రి హైస్కూల్లో 22కి 19, ఉప్పలపాడు జడ్పీ హైస్కూల్లో 19కి 17, సోమశిల జడ్పీ హైస్కూల్లో 29కి 13, సోమశిల గురుకుల గిరిజన పాఠశాలలో 28కి 6మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రవేటు పాఠశాలల వి ద్యార్థులు శాంతినికేతన్ స్కూల్లో 40కి 39, వికాస్ స్కూల్లో 36కి 35, లిటిల్ ఏంజెల్స్ 11కి 10మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 295మందికి గాను 225మంది, ప్రవేటు పాఠ శాల విద్యార్థులు 87కి 84మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. వెంగంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 10కి 10మంది నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మొదటిస్థానం కరటంపాడుదే



ఆత్మకూరు, మే6ప్రభాతవార్త: శనివారం విడుదలైన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ హైస్కూల్స్‌లో కరటంపాడు హైస్కూలుకు చెందిన ఎం.స్నేహలత 586మార్కులు సాధించి మండలంలోనే మొదటి స్థానం సాధించింది. ఈపాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు, సహచర ఉపాధ్యాయుల బోధనలతో పాఠశాలలో 90శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం తోపాటు 525మార్కులకుపైగా సాధించిన విద్యార్థులకు గార్లపాటి ఫౌండేషన్ నుండి అందుకుంటున్న లక్షరూపాయల చెక్కుకు 9మంది విద్యార్థులు ఎంపిక కావడం ఈ ఏడాది ప్రత్యేక విశేషం. స్నేహలతను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## టెన్త్‌లో టౌన్‌ఫస్ట్ గాయత్రి హైస్కూల్



**ఆత్మకూరు, మే6ప్రభాతవార్త:** పట్టణంలోని తూర్పువీధిలో ఉన్న గాయత్రీ హైస్కూల్లో ఎస్.ప్రణదీప్‌రెడ్డి 593మార్కులు సాధించి పట్టణ ఫస్ట్‌గా నిలిచాడు. నల్లపరెడ్డిపల్లి చెందిన ఈ విద్యార్థి తమ పాఠశాల అధ్యాపకుల సహకారంతో , తనలోని ప్రతిభతో ఈమార్కులు సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావ్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి అత్యధిక మార్కులు సాధించి పట్టణఫస్ట్‌గా నిలవడంతో కోటేశ్వరరావ్ సంతోషం వ్యక్తం చేశారు.

## 10వ తరగతి మర్రిపాడు హైస్కూల్ ప్రభంజనం

**మర్రిపాడు, మే6ప్రభాతవార్త:** శనివారం విడుదలైన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో మర్రిపాడు జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రభంజనం సృష్టించింది. 59మంది విద్యార్థులు 10వ తరగతి పరిక్షలు వ్రాయగా వారిలో 55 మంది మంచి ఫలితాలను సాధించి ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి, విద్యా కమిటీ చైర్మన్‌డి.వెంకటేశ్వర్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం శివజ్యోతి మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. హైస్కూల్ విద్యార్థులకు మంచి సులభతరమైన బోధన అందించే ఉపాధ్యాయులున్నారని వారి ఉత్తమ బోధనవలనే విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హైస్కూల్లో సంబరాలు జరుపుకున్నారు.

## మర్రిపాడు మండలంలో 10వ తరగతి పరిక్షా పలితాల్లో 90శాతం ఉత్తీర్ణత



**మర్రిపాడు, మే6ప్రభా తవార్త:** 10వ తరగతి పరి క్షల్లో మర్రిపాడు మండల పరిధిలోని 12 పాఠశాలల్లో 360మంది విదార్థులు పరి క్షకు హాజరుకాగా 322 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 90శాతం ఉత్తీర్ణత లభించింది. కదిరినాయుడుపల్లి ఉన్నతపాఠశాలకుఎ చెందిన ఉప్పునూతన మహిమ 577మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించింది . నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు ఎం.మనస్విని, పి.ధనుష్ 572, 566మార్కులతో మండల ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. టియన్‌పేట ఉన్నతపాఠశాలకు చెందిన గురుబాబు 550మార్కులు, నందవరం ఉన్నతపాఠశాల విద్యార్థులు లక్ష్మీప్రసన్న 546, మొబీనా 5435మార్కులు, చుంచులూరు ఉన్నతపాఠశాలకు చెందిన నవ్యశ్రీ 543 మార్కులు, కస్తూరీబా గాంధీ పాఠశాలకు చెందిన మహిత 541మార్కులు, మర్రిపాడు ఉన్నతపాఠశాలకు చెందిన యోగేష్ 539మార్కులు , చిలకపాడు ఉన్నతపాఠశాలకు చెందిన మహేష్ 534మార్కులతో తరు వాతి స్థానాల్లో నిలిచారు. చిలకపాడు ఉన్నతపాఠశాల లో 14కి 14మంది ఉత్తీర్ణత సాధించారు. చుంచు లూరు ఉన్నతపాఠశాలలో 28కి 27, కదిరినాయుడుపల్లి ఉన్నతపాఠశాలలో 17కి 16మంది, మర్రిపాడు ఉ న్నతపాఠశాలలో 59కి 55మంది, పొంగూరు ఉననతపాఠశాలలో 15కి 13మంది, నందవరం ఉన్నత పాఠశాలలో 39కి 37, పోలిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాలలో 25కి 21, టిఎన్‌పేట 19కి 16, బ్రాహ్మణపల్లి 11కి 7, కంపసముద్రం 21కి 12, , నందవరం మోడల్‌స్కూల్లో 78కి 73మంది , కస్తూరీబా గాంధీ పాఠశాలలో 34కి 31మంది ఉత్తీర్ణులైనట్లుమండల విద్యాశాఖాధికారి మాలకొండరావ్ తెలిపారు. ఉత్తీ ర్ణులైన విద్యార్థు లకు, ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యా ర్థులకు ఎంఇఒ మాల కొండరావ్,నందవరం మోడల్‌స్కూల్ విద్యాకమిటీ చైర్మెన్ చిట్టెం రాధ, గణిత ఉపా ధ్యాయుడు శ్రీనివాసకుమార్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గణితంలో నూటికి నూరు మార్కులు సాధించినవారికి గణితఉపాధ్యాయుడు సరసశ్రీనివాసకుమార్ 1000రూపాయల నగదునుబహుమతిగా ప్రకటించారు.

## విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించుకోవాలి



**కావలి రూరల్, మే 6 ప్రభాతవార్త** విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకొని ఆత్మవిశ్వాసాన్ని కలిగి వుండాలని ప్రముఖ సైకాలజీ మోటివేటర్ డాక్టక్ కె.నరసింహారెడ్డి తెలిపారు. కావలి ముసునూరు టోల్‌ప్లాజా సమీపంలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలుల 600 మంది ఎన్‌సిసి క్యాడెట్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో శనివారం డాక్టర్ నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నైతిక విలువలు ఎలా పెంపొందించుకోవాలో, ఆత్మవిశ్వాసం ఏ విధంగా కలిగి వుండాలో వివరించారు. దేశభక్తి, ఎన్‌సిసి క్యాడెట్స్‌గా నిర్వహించాల్సిన బాధ్యతలు, నేటి సమాజంలో జరుగుతున్న విషయాలు, తదితర అంశాలపై ఆయన ఆసక్తికరంగా ఉపన్యసించారు. అనంతరం క్యాంప్ కమాండెంట్ లెఫ్టెంట్ కల్నల్ సునీల్ కుమార్, సుబేదార్ మేజర్ రాజేష్‌కుమార్, ట్రైనింగ్ అధికారి సుమాల్, క్యాంప్ ఎన్‌సిసి అధికారి బాలబ్రహ్మాచారిలు పాల్గొని నరసింహారెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్‌సిసి అధికారులు వెంకటేశ్వర్లు, హరీష్‌రెడ్డి, పెంచలపుల్లయ్య జయరాం, సౌజన్య, శ్రీపతి ప్రసాద్, జావిద్, ప్రదీప్, ఆర్మీ స్టాఫ్ పాల్గొన్నారు.

## పదోతరగతి ఉత్తీర్ణత ఫలితాలు

**ఉదయగిరి మే 6 ప్రభాతవార్త** ఉదయిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నందు 376 మంది విద్యార్దులకు గాను 294 మంది ఉత్తీర్ణతలో78 శాతం సా ధించారని ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి షేక్ మస్తాన్ వలి తెలిపారు. ప్రవేటు పాఠశాల 55 మంది విద్యార్దులకు గాను 53 మంది ఉత్తీర్ణ సాధించారని తెలిపారు. ఉదయగిరి మండలం మొత్తం మీద80.5 శాతం విద్యార్దులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుండి మండల స్దాయిలో మొదటి స్దానం ఆర్ కీర్తన 574 మార్కులతో ద్వితీయ స్దానంలో, విద్యాధనుశ్రీ 570 మార్కు లు, తృతీ యస్దానంలో ఎస్‌కె హర్షియా 569 మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మండలంలోని గండి పాళెంలో గల బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లో వందకు వందశాతం గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి హై స్కూల్‌లో 70 శాతం, వెంగళరావు నగర్ హైస్కూల్‌లో 85 శాతం విద్యార్దులు ఉత్తీర్ణులైయ్యారని తెలిపారు. పదోతరగతి ఫైల్ అయిన విద్యా ర్దులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణులైయ్యే విదంగా శిక్షణ ఇవ్వాలని ఆయా స్కూళ్ల ప్రధానో పా ధ్యాయులకు సూచించారు. పదోతరగతి పాస్ అయిన విద్యార్దిని విదా ్యర్దులకు అభినందనలు తెలియజేశారు.

## పదిలో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమఫలితాలు



**జలదంకి, మే6, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన పదవతరగతి పరీక్షాఫలితాలలో జలదంకి మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్దిని విద్యార్దులు ఉత్తమఫలితాలను సాధించారు. జలదింకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశా విద్యార్దిని పులిగుంట.లక్ష్మీ శ్రీనిధి 581 మార్కులు సాధించి మండల టాపర్గ నిలి చింది. ఈపాఠశాలలో 134మంది పరీక్షలకు హాజరుకాగ వారిలో 95మంది ఉత్తీర్ణులైనారు. ఉత్తీర్ణతాశాతం 71, వారిలో 11మంది 500 పైచిలుకు మార్కులు సాధించి తమప్రతిభను చాటారు. గట్టుపల్లి చింతల పాళెం ఉన్నత పాఠశాలలో 26మంది పరీక్షలకు హాజరుకాగ, 18మంది ఉత్తీర్ణులై నారు. శాతం 69కాగ అభిషేక్ అనే విద్యర్ది 497 మార్కులు సాధించి పాఠశాల టాపర్గ నిలిచాడు. బ్రాహ్మణక్రాక పాఠశాలలో మొత్తం 42మంది పరీక్షలకు హాజరుకాగ 32మంది ఉత్తీర్ణులైనారు. పాస్ శాతం 76గ నమోదైంది. కె.ఎమ్.ఎస్‌హన్షిక571 మార్కులు సాధించి మొదటి స్దానంలో నిలిచింది. చామదల స్కూల్‌లో 29మంది హాజరుకాగ 26మంది ఉత్తీర్ణులైనారు. పాస్‌శాతం 90గనమోదైశభాస్ అనిపించారు. వారిలో ఎస్.కె సుల్తాన్ 543మార్కులు సాధించి భళార అనిపించాడు. ఇక సోమవరపాడు పాఠశాలలో 69మంది పరీక్షలకు హాజరవగ వారిలో 47మంది ఉత్తీర్ణులైనారు. ఉత్తీర్ణతాశాతం 68గనమోదైంది. ఎం.వెంకటేశ్వర్లు 568మా ర్కులు సాధించాడు. ఆయా పాఠశాలలో అత్యదిక మార్కులు సాధించిన పల్లెసీమల విద్యాకు సుమాలను ప్రధానోపాద్యాయులతోపాటు, ఉపాద్యాయినీ ఉపాద్యాయులు, గ్రామస్తులు అభినందనలలో ముంచెత్తారు.

## పొదలకూరులో పది ఫలితాలలో డిఎన్‌ఆర్ విద్యార్దుల ప్రతిభ



**పొదలకూరు మే 6 ప్రభాతవార్త** గడిచిన 2023 విద్యా సంవత్సరంలో పది పరీక్షలలో పొదలకూరు మండల విద్యార్దులు పదిలో పది ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ముఖ్యమంగా పట్టణంలో డిఎన్‌ఆర్‌జడ్‌పిపి బాలికల హైస్కూల్ పొదలకూరులో 2023 వ సంవత్సరానికి గాను పదోతరగతి విద్యార్దులు 145 మంది పరీక్షలకు హాజరైయ్యారు. మండలం ఫస్టు ఎ. వైష్ణవి 592, ఆర్ తేజశ్రీ 584, కె .సాయిభార్గవి 582 మార్కులు సాధించి పట్టణంలో ప్రముఖ మార్కులు పొందిన విద్యార్దులుగా రికార్డులు నమోదు చేసుకున్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు మీడియంలో 45 మంది పాస్ అయ్యారని ,ఇంగ్లీషు మీడియంలో 40 మంది పాస్ అయ్యారని మొత్తం 59 శాతంగా నమోదు అయిందని 500 మార్కులు సాధించిన వారి సంఖ్య ప్రభుత్వ బాలికల పాఠశాలలో 16 మంది రికార్డు నమోదు చేశారని పాఠశాల ఉపాధ్యాయుల బృందం తెలిపింది. డిఎన్‌ఆర్ జడ్‌పి జిహెచ్‌ఎస్ పొదలకూరు విద్యార్దినులు ఎ.వైష్ణవి, ఆర్ తేజస్విని, సాయి భార్గవి, సాధించిన అత్యదిక మార్కులకు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి మండల ర్యాంకుల సాధించిన విద్యార్దినులకు పొదలకూరు మండల యుటిఎఫ్ శాఖ అభినందనలు తెలిపారు.

## ఉదరకోశ వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం



**పత్రికా ప్రకటన**

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి మండలం, తుమ్మలపెంట గ్రామ సర్వే నెంబరు 1681-1ఎరులో య.0.621/2 ట్లు భూమిలో ఏర్పరిచిన ప్లాట్లలో 70 అంకణములకు సంబంధించి కావలి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 22.05.2010 తేదీన 2552/2010గా రిజిష్టరు కాబడిన విక్రయ పత్రము 05.05.2022 తేదీన కావలి టౌన్, ఎమ్ఆర్ఓ ఆఫీసు వద్ద బండి ట్యాంకు కవర్‌లో వుంచగా పోయినది. దొరికిన వారు తెలియజేయగలరు.

ఇట్లు... VAYILA ELIJIBETH, Cell : 6281398169

**నెల్లూరు మే 6, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ సూపర్ స్పె షాలిటీ ఆసుపత్రిలో ఉదరకోశ వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలను చేస్తున్నట్లు ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి వెలడించారు. శనివారం ఆ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసా ద్‌రెడ్డి, గ్యాస్ట్రోఎంట్రాలజిస్టు డాక్టర్ ఎంజి.శ్రీనివాస్, సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్టు డాక్టర్ వి.ద్వారకానాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ ఈ నెల 8 నుండి జూన్ 7వ తారీఖు వరకు రూ.3వేలు విలువ గల పరీక్షలను ఉచితంగా చేస్తామని తెలిపారు. 15ఏళ్ళుగా ఇక్కడ ఉదరకోశ వ్యాధులకు శస్త్రచికిత్సలను విజయవంతంగా చేయడంలో ఒక ప్రత్యేక స్థానాన్ని నారాయణ సంపాదించిందన్నారు. ప్రధానంగా లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సల్లో తిరుగులేని విజయాలను చవి చూశామన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో జంక్‌ఫుడ్స్ తదితర కారణాలతో ప్రజలు అధిక సంఖ్యలో ఈ ఉదరకోశ వ్యాధులకు గురి అవుతున్నారన్నారు. ఎంతోమంది ఈ వ్యాధుల బారినపడుతుండడంతో ప్రత్యేకంగా వైద్య పరీక్షలు ఉచితంగా అందించడమే కాకుండా సీటీ స్కాన్ (అబ్డామిన్) 50శాతం రాయితీతో చేస్తున్నారని వివరించారు. ఉదర సంబంధిత క్యాన్సర్, క్లోమగ్రంధి, లివర్ ట్యూమర్స్, మలద్వార క్యాన్సర్, పిత్తాశయంలో రాళ్ళు, పచ్చకామెర్లు, మలములో రక్తస్రావము, ఊబకాయము, మలబద్ధకము లాంటి వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షల ప్యాకేజీని నారాయణలో గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగంలో అందుబాటులో ఉంచామని, ఇలాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. లివర్, పాంక్రియాస్‌లో చీము గడ్డలు ఉన్నవారికి ఆపరేషన్ లేకుండా అల్ట్రాసౌండ్ గైడెడ్‌తో తొలగిస్తామన్నారు. లివర్‌లో క్యాన్సర్ గడ్డలను రేడియోఫ్రీక్వెన్సీ అబ్‌లేషన్ ఆపరేషన్ అవసరం లేకుండా గడ్డలను కరిగిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం నారాయణ ఆసుపత్రిలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామని, అపాయింట్‌మెంట్ కోసం 9640100555, 7331170063 పోను నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో స్వామివారికి శనివారం ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో నాగవల్లి పత్రాలతో త్రప్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఇందుకూరుపేట తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంక రించారు. రుత్వికులు సుబ్బయ్య, స్వామి, నందకుమార్ స్వామి, జయప్రకాష్ స్వామిలు ఉన్నారు.

## జిల్లా స్థాయిలో కోవూరు బాలిక ప్రతిభ



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని మొబీనా సుల్తాన్ 600 మారునకలకు గానూ 586 మార్కులు సాధించి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో మొబీనాకు ప్రాధానోపాధ్యాయులు నరసిం హమూర్తి స్వీట్లు తినిపించి తమ ఆనందాన్ని మొబీనా తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు లలిత 577, అమూల్య 574 మార్కులు సాధించారని, వీరితో పాటు తమ పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాదించారన్నారు. 60 శాతం ఫలితాలు వచ్చాయని, ఈ కృషి అంతా ఉపాధ్యాయులు , విద్యార్థులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతామాధురి, అరుణ, తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చొరవ



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** గ్రామ సచివలయ పరిధిలో పనిచేసే వలంటీర్లు తప్పనిసరిగా అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని 3వ సచివాలయంలో శనివారం ఆయన సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వలంటీర్ వారంలో మూడు రోజుల పాటు తప్పనిసరిగా ఫేస్ యాప్‌లో అటెండెన్స్ వేయాలన్నారు. వారి వారి పరిధిలోని 50 కుటుంబాల్లో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపకుండా బాధ్యతగా విధులు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో సచివాలయ కార్యదర్శి రమేష్, ఉద్యోగులు ఉన్నారు.

## ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, మే 6 ప్రభాతవార్త : బాలల ఉచిత నిర్భంద హక్కు చట్ట ప్రకారం ఆర్థికంగా బలహీన వర్గా పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో 1వ తర గతిలో ఉచిత అడ్మిషన్లు పొందేందుకు రెండవ విడత ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేది నుంచి 15వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కునేందుకు గడువు ఉంద న్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు నెట్ సెంటర్‌లోగానీ, ఆన్‌లైన్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవాలని ఈ సంద ర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ నెల 10వ తేది నుంచి 20వతేది వరకువచ్చిన దరఖాస్తులను పరిశీలన చేయడం జరుగు తుందన్నారు. ఈ నెల 22వ తేది లాటరీ ద్వారా అర్హుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ నెల 24వ తేది నుంచి 28వ తేది వరకు ఎన్నిక కాబడిన విద్యా ర్థులను ఆయా ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో అడ్మి షన్లు చేసుకోవడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కొడవలూరు మండలం ప్రధమ స్థానంలో విద్యార్థి జయచంద్ర



కొడవలూరు మే 6ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరమునకు శనివారం ఉదయం 11గంటలకు విడదల చేసిన పదోవ తరగతి ఫతితాలలో కొడవలూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తంగా 304 మంది విద్యార్థులు పరిక్షకు హాజరుకాగా, ఇందులో 182 మంది విద్యా ర్థులు పాస్ అయినారు అని కొడలవలూరు మండల విద్యాధికారి జి. వసంత కుమారి ప్రభాతవార్తకు తెలియజేశారు. మండలం మొత్తంలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులు నూటికి 60 శాతం మంది పాస్ అయినట్లుగా తెలిపారు. ఇందులో మండలంలో కె. జయచంద్ర విద్యార్థి 571 మార్కులతో ప్రధమస్థానం సాధించగా, 552 మార్కులతో ఇ.వినయ్ ద్వితీయ స్థానంలో నిలిచారు అనితెలిపారు. అయితేమం డలం లోని కొడ వలూరు జెడ్పీ పాఠశాల నందు 83 శాతం విద్యార్థులు, నార్త్‌రాజుపాలెం జెడ్పీ పాఠశాల నందు 42 శాతం విద్యార్థులు, యల్లాయపాలెం జెడ్పీ పాఠశాల నందు 57 శాతం, గండవరం జెడ్పీ పాఠశాల నందు 43 శాతం, కొత్తవంగల్లు జెడ్పీ పాఠశాల నందు 72 శాతం, రెడ్డిపాలెం జెడ్పీ పాఠశాల నందు 60 శాతం, ఎపిటిడబ్ల్యూఆర్‌ఎస్ పాఠశాల నందు 74 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

## ప్రజలకు జవాబుదారితనంగా సచివాలయాల పనితీరు వుండాలి



**కావలి, మే 6 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాకరంగా ప్రవేశపెట్టిన సచివాల యాలు ప్రజలకు జవాబు దారితనంగా వుండాలని కావలి డివిజనల్ సచివాలయాల అభివృద్ధి అధికారిణి కన్‌కదుర్గాభవాని తెలిపారు. శనివారం కావలి మున్సిపాల్టీ పరిధిలోని శాంతినగర్, వెంగళరావు నగర్‌లలోని సచి వాలయాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతినగర్ సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ కార్యదర్శి డి.రవీంద్ర పనితీరు సక్రమంగా లేదని ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికక్కడే ము న్సి పల్ కమిషనర్ శ్రీనివాసులతో మాట్లాడి కార్యదర్శి రవీంద్రపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. అనంతరం ఆమె సచివాలయాల పనితీరు ఎలా వుండాలో అవగాహన కల్పించారు. సచివాలయాల ప్రాధా న్యత తెలుసుకొని సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులకు అందేలా పాటు పడాలన్నారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించే దిశగా సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు పనిచేయాల న్నారు. ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు. ప్రజల ప్రశంసలు అందుకోవాలన్నారు. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు.

## న్యాయమూర్తుల నివాసభవన సముదాయాలకు శంకుస్థాపన



**నెల్లూరు(క్రైమ్), మే6, ప్రభాతవార్త:** నగరంలోని కిమ్స్ ఆసుపత్రి సమీపంలో జిల్లా న్యాయమూర్తుల నివాసభవన సముదాయాలకు హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర వర్చువల్‌గా శంకుస్తాపన కార్యక్రమంలో పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించా రు.హైకోర్టు న్యాయమూర్తి డి.రమేష్,నెల్లూరు జిల్లా ప్రధా నన్యాయమూర్తి కుమారి యామిని ఆద్వర్యంలో శంకుస్తాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయమూర్తి రమేష్ మాట్లాడుతు రెండు సంవత్సరాల క్రితం కోర్టుప్రాంగణంలో నూతన భవననిర్మాణం శంకుస్తాపన చేశామని వాటిని మరికొన్ని రోజులలోనే ప్రారంబోత్స వానికి సిద్దం అవుతున్నాయని అన్నారు.అలాగే ఈరోజు శంకుస్తాపన చేసిన న్యాయమూర్తుల భవన సముదాయాన్నికూడ వీలైనంత త్వరగ నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తనవంతుగ కృషిచేస్తానని స్పష్టంచేశారు.జిల్లాలో కోర్టుల పనితీరు చేపడుతున్న అవగాహనా కార్యక్రమాలగుర్చి న్యాయమూర్తులను సిబ్బందిని అభినందించారు. అనంతరం జిల్లా న్యాయ మూర్తులు,న్యాయవాద ప్రతినిదులు,న్యాయమూర్తి రమేష్ దంపతులను ఘనంగ సత్కరించారు.ఈకార్యక్రమంలో జిల్ల న్యాయమూర్తులుజిల్లా బార్‌అసోషియేషన్ ప్రసిడెంట్ ఉమామహేశ్వరరెడ్డి,స్టేట్‌బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖరరెడ్డి,జాయింట్ సెక్రటరి అన్వర్‌భాష,న్యాయవాదులు రోజా రెడ్డి,హుస్సే న్ అహమద్,సుధీర్‌రెడ్డి,సుబ్రహ్మణ్యం,బార్‌అసోసియేషన్ సభ్యులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు జూన్ 12 లోగా పూర్తికావాలి



కోవూరు, మే 6 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో నాడు–నేడు పథకం కింద చేపడుతున్న పనులు జూన్ 12 లోగా నూరుశాతం పూర్తయ్యేలా ప్రదానోపాద్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాసకుమార్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని నాడు–నేడు పనులు జరుగుతున్న పాఠశాలల ప్రదానోపాధ్యాయులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సీఆర్‌పీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పక ఉండాలన్నారు. అదేవిధంగా నూరుశాతం పనులు సకాలంలో పూర్తిచేసి పాఠశాలలు తెరిచే లోగా పనులు నాణ్యతగా ఉండాలన్నారు. అదేవిదంగా మరుగుదొడ్లకు సంబంధించి స్లాబ్ వేసిన వెంటనే రెడ్‌నెస్ యాప్‌లో నమోదు చేయాలని సంబంధిత పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు సూచించారు. నమోదు చేస్తేనే అనంతరం మరుగుదొడ్ల నిర్మాణానికి కావల్సి న టైల్స్, ఇతర మెటీరియల్స్ ప్రభుత్వం నుంచి సరఫరా అవుతాయన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ రోజూవారీగా చేపట్టే పనులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలల వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఈఈలు మహేంద్ర, ప్రవీణన, మండల విద్యాశాఖ అధికారి రహీమ్ ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్, మే 6, ప్రభాతవార్త** క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్‌టు డోర్ చెత్త సేకరణకు ప్ర జలంతా సహకరించా లని,ఆసుపత్రులు, వ్యాపార ,వాణిజ్య కార్యాలయాల నిర్వహకులు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వికాస్‌మర్మత్ హెచ్చరించారు. స్థానిక 44,46వ డివిజన్ల పొగతోట, గాంధీ బొమ్మ,ఆర్.ఆర్ స్ట్రీట్,ట్రంక్ రోడ్డు,పెద్ద బజార్ ప్రాంతాల్లోని శానిటేషన్ మస్టర్ పాయింట్‌ను కమిషనర్ శనివారం ఉదయం 6గంటలకు తనిఖీ చేశారు.డివిజన్ పరిధిలో శానిటేషన్ సిబ్బంది హాజరును కమిషనర్ పరిశీలించారు.పొగతోట ప్రాంతంలోని ఆసుపత్రులు,మెడికల్‌షాపుల నిర్వహకులు పరిసరాలపరిశుభ్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని,కార్పొరేషన్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలు అందించాలని సూచించారు.సమీపంలో ఉన్న ఒక హోటల్ నిర్వహకులు వ్యర్థాలను రోడ్డుపై వేయడాన్ని గుర్తించిన కమిషనర్‌పద్దతి మార్చుకోకపోతే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.అనంతరం స్థానిక పెద్దబజారు ప్రాంతంలోని మాంసం మార్కెట్‌ను తనిఖీ చేశారు.జంతువధ కేంద్రంలో అత్యంత పరిశుభ్రత పాటించాలని,వ్యర్థాలు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు.నగరపాలక సంస్థ సూచించిన అన్ని ప్రమాణాలను జంతువధ కేంద్రంలో పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు.నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లో పారిశుధ్య నిర్వహణ పనులు ఆకస్మికంగా తనిఖీ చేస్తానని,విధినిర్వహణలో ప్రతిఒక్కరూ బాధ్యతాయూతంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, సూపర్వైజర్లు,సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 10 ఫలితాల్లో ఓవెల్ విద్యార్థుల విజయదుంధుబి



**నెల్లూరు,మే6 ప్రభాతవార్త–విద్య** శనివారం విడుదలైన 10వ తరగతి ఫరీక్షా పలితాల్లో నగరంలోని స్థానిక ఓవెల్ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయదుందుభి మోగించారు. పి.భవ్యన్ 594 మార్కులతో ప్రదమస్థానాన్ని కైవశం చేసుకున్నారు. అలాగే ఏ.దుర్గాహనుమంత్ ప్రసాద్,సిహెచ్.యశ్విత లు 593 మార్కులు, ఎం.వెంకటఆకాశ్ 590మార్కులు, మోనితరెడ్డి 590 మార్కులతో సత్తా చాటారు. ఈ సందర్బంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓవెల్ విద్యాసంస్థల సిఎండి ఆర్.వేణు ఈ సందర్బంగా మాట్లాడుతు తమ విద్యార్థులు 5మంది 590కంటే అధిక మార్కులు సాధించారన్నారు. 31మంది విద్యార్థులు580కంటే అధిక మార్కులు, 65మంది విద్యార్థులు570కంటే ఎక్కువ మార్కులు సాధించారని ఇది తమకెంత గర్వకారణమన్నారు. 120మంది విద్యార్థులు 560 మార్కులు సాధించారని, 164మంది 550 పై చిలుకుమార్కులు సాధించారన్నారు. ప్రస్తుతం ర్యాంకులు సాధించిన విద్యార్థులు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ ప్రమీల, జిఎం మహదేవ్, ఈడీ బాలు, డిజిఎం, ఏజిఎం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోవూరులో సోమిరెడ్డి పరామర్శలు



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** కోవూరు మండల స్పోర్ట్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు, సీనియర్ పార్టీ నాయకుడు గాదిరాజు అశోక్‌కు మార్ మాతృమూర్తి నాగేశ్వ రమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శనివారం పరామర్శించి తమ సానుభూతిని తెలియ జేశారు.ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. ఈ సందర్బంగా ఆయన కుటుంబ సభ్యులనుఓదార్చారు. టీడీపీ నాయకులు విజయ్‌కుమార్, వెంకట్, తదితరులు ఉన్నారు.

## ఆస్థిపన్నుల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,మే6,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తిపన్ను,కుళాయి పన్ను,ఖాళీస్థలం పన్ను,యూజర్ చార్జీలు పెద్దమొత్తంలో బకాయిలు ఉన్న బకాయిదారుల వద్దకు స్వయంగా వచ్చి స్పెషల్ కలెక్షన్ డ్రైవ్‌లో భాగంగా నగరపాలకసంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ బకాయిల వసూలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా శనివారం భారీమొత్తంలో బకాయిలు ఉన్న డిఆర్ ఉత్తమ హోటల్,ఎమ్.జి.బిమాల్,జివిఆర్‌ఆర్ కళాశాల, ప్రియదర్శిని కళాశాల వంటి వివిధ ప్రముఖ వాణిజ్య,వ్యాపార కేంద్రాలు,విద్యాసంస్థలు యజమానులను కమిషనర్ నేరుగా కలిసి బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.సదరు పన్నులు బకాయిలు వసూలు కార్యక్రమంలో అన్ని రకాల వసూళ్ళుకలిపి రూ.76,58,000 /- వసూలు చేయడం జరిగిందన్నారు.కాగా సదరు బాకాయిల వసూలు కార్యక్రమంఇకపై ప్రతి రోజూ నిర్వహింపబడుతుందని ప్రజలు,వ్యాపారస్తులు,వారి పన్ను బకాయిలను వెంటనే చెల్లించి నగరఅభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ కోరారు.ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్ర మంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,రెవెన్యూ అధికారులు,సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.




## పది ఫలితాల్లో శ్రీసాయి మహావిద్యాలయ విద్యార్థుల ప్రతిభ




**నెల్లూరు,మే6 ప్రభాతవార్త–విద్య** 2023 పదవతరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక వేదాయపాలెం సెంటర్‌లోగల శ్రీసాయి మహావిద్యాలయ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిబ కనపరిచారు. డి.జాహ్నవి 587,బి.నిషిత 584 మార్కులు, పి.చెంచుమహేష్ 584, టి.సాయి సహ్రస 579మార్కులు, ఎస్‌కె.జకియా579, సిహెచ్ యోచన 577, టి.సుష్మశ్రీ574, డి.నిహారిక రెడ్డి 570,టి.హరికృష్ణ568, ఎస్‌కె.అర్షియా 567, బి.దుయ్‌కుమార్567,కె.స్పూర్తి564,ఎస్‌డి.పాజిల్560, ఎస్‌డి.మతీన్ అహ్మద్560, జి.శేషువైష్ణవి559,కెకె.హర్షవర్దన్556, ఆర్.రిషిత552, లు అత్యుత్తమ ప్రతిభ కపరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అభినందిన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ టి.నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతు తమ విద్యార్థులు 10 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనపరచటం గర్వకారణమన్నారు. ఒత్తిడి లేని విద్యను సీనియర్ అధ్యాపకులపై సులవైన మార్గాల ద్వారా అందించట వలన ఇంతటి విజయాలు సాధించటం జరిగిందన్నారు.నూటికి నూరుశాతం ఉతీర్ణతను సాధించటం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకన్నాన్ని నిలబెట్టుకున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియంతృత్వ పాలనకు నిదర్శనం జగన్



**నెల్లూరు మే 6, ప్రభాతవార్త–వైద్యం** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా నియంతృత్వ పాలన ఇప్పటి వరకు తాము చూడలేదని, నియంతృత్వ పాలన అంటే ఎలా ఉంటుందో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనతో తామే కాక ప్రజలకు కూడా అర్థం చేసుకోవచ్చని భారతీయ పార్టీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి ధ్వజమెత్తాడు. శనివారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రజల విశ్వాసాన్ని, ఆపార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని కోల్పోయారన్నారు. గతంలో పాదయాత్రలో ఒక అవకాశం ఇవ్వండి రాష్ట్రాన్ని అవినీతిరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని చెప్పి, నేడు రాష్ట్రాన్ని పూర్తిగా అవినీతిమయం చేసిన సీఎం ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగనేనని దుయ్యబట్టారు. ఆయన బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతంతో సొంత చిన్నాన్న హత్యలో సీబీఐ విచారణలో సాక్ష్యాలను తారుమారు చేసేందుకు జగన్ ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టులో అవినీతిని బయటపెట్టి దానిని పూర్తి చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత కనీసం డైయాఫ్రమ్‌వాల్‌ని పూర్తి చేయలేకపోయాడన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా నేడు రాష్ట్ర ప్రజలను నవ్వులపాలు చేసిన వ్యక్తి సీఎం అన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ఎలాంటి సాక్ష్యాలు లేకుండా వారిపై వైసీపీ ప్రభుత్వం కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారని మండిపడ్డారు. లిక్కర్ బాటిళ్ళపై జగన్ పేరుపెట్టి నాశిరకం మందు, ఇసుక, సిలికా, మట్టిలను దోచుకుని రాష్ట్ర, ఈ జిల్లాలో కూడా ప్రకృతి వనరులను దోచుకుని వేలకోట్లు సొమ్ము చేసుకోవడమే కాకుండా పేదల ప్రాణాలను హరిస్తున్నాడన్నారు. ఈ అవినీతిపై రాష్ట్రపార్టీ ఆదేశానుసారం త్వరలోనే గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయిలో ప్రజల సహకారంతో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, దాడులు, హత్యలు, మానభంగాలపై చార్జీషీట్లు దాఖలాలు చేసి, ఆయా ప్రాంతాల నాయకులతో పోలీసుస్టేషన్‌లలో పిర్యాదులు చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగరాల.సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యర్రబోలు.రాజేష్, గద్దం.విజయకుమార్ యాదవ్, బత్తి.శ్రీనివాసులు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా.అశోక్‌నాయుడులు పాల్గొన్నారు.

## మద్యం, అవినీతి వీడి ఉద్యోగాలు కల్పించు




**నెల్లూరు మే 6, ప్రభాతవార్త–వైద్యం** జగన్‌కి మద్యం, అవినీతి మీద ఉన్న ప్రేమ నిరుద్యోగులపై ఉంటే ఈ రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలని పోషించుకునే వారని, జగన్ ఇకనైనా మద్యం, అవినీతిని పక్కనపెట్టి ఉద్యోగాలను కల్పించాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు. శనివారం నగరంలోని గాంధీబొమ్మ కూడలి నుండి విఆర్సీ కూడలి వరకు డ్రగ్స్, మద్యం వద్దు, ఉద్యోగాలే ముద్దు అంటూ కోటంరెడ్డి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోతే నిరుద్యోగులే సీఎం జగన్ తరుముకునే రోజులు వస్తాయన్నారు. జగన్ పరిపాలనను పూర్తిగా పక్కనపెట్టి బాబాయి హత్య కేసులో తమ్ముడు, ఆయన భార్యని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని కోటంరెడ్డి ఆరోపించారు. జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయకుండా జగన్ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నాడన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలనే ఆలోచన లేకుండా గంజాయి, మద్యం, డ్రగ్స్‌లతో కేంద్రంగా రాష్ట్రాన్ని తయారు చేశాడని విమర్శించాడు. దీంతో యువత, నిరుద్యోగులు చెడు అలవాట్లకు బానిసలుగా మారిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో వచ్చిన పరిశ్రమలు జగన్ కమిషన్లు అడగడంతో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. కనీసం నోటిఫికేషన్లు కూడా ఇవ్వకుండా రూ.5వేలతో వాలంటీర్లను నియమించాడని ఆరోపించాడు. ఈ కార్యక్రమంలో నాయకులు నగర అధ్యక్షుడు మామిడాల.మధు, పిట్టి.సత్య నాగేశ్వరరావు, కప్పిర.శ్రీనివాసులురెడ్డి, కువ్వారపు.బాలాజీ, రామగిరి.సుబ్బు, ఆకుల.హనుమంతురావు, పుట్ట.అజయ్‌రెడ్డి, ఉచ్చి.భువనేశ్వరీప్రసాద్, పసుపులేటి.మల్లిఖార్జున, రమణయ్య, దాసరి.వేణు, అన్నపూర్ణ, బ్రహ్మంగుప్తా, కేపి.చౌదరి, వెంకయ్య యాదవ్, ఇక్బాల్, కమ్మ.కళ్యాణి, శ్రీదేవి, మొయినుద్దీన్, ఖాదర్‌బాషా, కప్పిర.రేవతి, నాగేంద్ర, నారాయణరెడ్డి, అబ్దుల్‌మస్తాన్, కె.సురేష్, జాఫర్, జహీర్, దర్శి.హరికృష్ణ భారీ సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

## 44 శాతం పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత



**సైదాపురం మే 6 ప్రభాతవార్త** సైదాపురం మండలం పదోతరగతి పలితాలలో 44 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఇఒ దయాకర్‌రావు తెలిపారు. ఈ సందర్బంగా శనివారం ఆయన మాట్లాడుతు మండల పరిధిలోని గిద్దలూరు గ్రామం జడ్పి హైస్కూల్‌కి చెందిన పొట్టిపాటి చందుహాసిని ప్రథమం 572, తురిమెర్ల గ్రామ జడ్పి హై స్కూల్‌కి చెందిన జాన రేష్మా ద్వితీయ 558, అదే విధంగా గిద్దలూరుకు చెంది కంటే హిమబిందు తృతీయ 554 ఫలితాలు సాధించడం జరిగిందని ఆయన తెలిపారు.మండలంలో 221 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 120 మంది ఉత్తీర్ణత అయినట్లు ఎంఇఒ తెలిపారు.

## చిన్నారులకు ఎన్ఎస్ఆర్ ట్రస్టు అండ



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు పంచాయతీలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను పరిశీలించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పంచాయతీలోని ఎన్. పూజితకు 20 వేలు, ఎన్. వెంకట సునీతకు 20 వేలు, పి. ఉజ్వలకు 20 వేలు, పి. జాహ్నవికి 20 వేలు, షేక్ అయాన్‌కు 20 వేలు, టి. మహేంద్రకు 20 వేలు మొత్తం లక్షా 20 వేల రూపాయలను నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆ పిల్లలకు 18 సంవత్సరాలు వచ్చే వరకు బ్యాంకులో ఫిక్స్‌డ్ చేసిన డిపాజిట్ బాండ్లను వారి కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపీఎల్‌డీఏ చైరమన్ జి. విజయ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

## 10ఫలితాల్లో సత్తా చాటిన విద్యోదయ అపెక్స్ విద్యార్థులు



**నెల్లూరు,మే6 ప్రభాతవార్త–విద్య** రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో నగరంలోని స్థానిక విద్యోదయ అపెక్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు కైవశం చేసుకుని సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకటాద్రి నాయుడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చైత్రిక, ఖుషిలు 583 మార్కులతో పాఠశాల లో ప్రథమస్థానం కైవశం చేసుకున్నారనన్నఉ. విజయలక్ష్మీ 572 మార్కులతో ద్వితీయస్థానం, తృతీయస్థానాన్ని ఫరియా సుల్తానాలు సొంతం చేసుకోవటం జరిగిందన్నారు. 26మంది కిపైగా విద్యార్థులు 90శాంతకంటే ఎక్కువగా మార్కులు సాదించటం జరిగిందని, నూటికి నూరుశాంత ఉత్తీర్ణత శాతాన్ని సాధించటం గర్వకారణమన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో పరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల డైరెక్టర్ పద ్మజ, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 10ఫలితాల్లో సత్తా చాటిన ఎస్‌విఆర్ విద్యార్థులు



**నెల్లూరు,మే6 ప్రభాతవార్త–విద్య** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2023 సంవత్సరం పది పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో నగరంలోని స్థానిక సత్యనారాయణపురం ఎస్‌విఆర్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పి. నిత్య పద్మ ప్రియ 586 మార్కులతో పాఠశాల ప్రదమస్థానాన్ని కైవశం చేసుకుంది. అలాగే వి.రామ్‌చరణ్‌రెడ్డి579, ఎం.పెంచలగౌతమి 575 అత్యధిక మార్కులు సాదించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యా ర్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. పాఠశాల కరస్పాండెంట్ అందే శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ రమేష్‌బాబులు ఈ సందర్బంగా మాట్లాడుతు తమ విద్యార్థులు 9మంది 550కి పైగా మార్కులు సాధిం చారన్నారు. 18మంది విద్యార్థులు 500లకుపైగా మార్కులు సాధించటం జరిగిందన్నారు. అలాగే అనేక మంది విద్యార్థులు సబ్జెకుల వారీగా 100శాతం మార్కులుకైవశం చేసుకోవటం జరిగిందన్నారు. నిరుపేదల స్థాయినుండి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అది విద్యతోనే సాద్యమౌతుందన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృసిచేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందిం చారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి విడుదలైన మహీంద్రా బోలెరో మ్యాక్స్ పికప్




**నెల్లూరు,మే6 ప్రభాతవార్త–విద్య** మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ నుండి నూతన ఉత్పాద న బొలెరో మ్యాక్స్ పికప్ ను నగర మార్కెట్‌లోకి లాంచనంగా విడుదల చేశారు. నగరంలోని స్థానిక అయ్యపగుడి సెంటర్‌లో గల మహీంద్రా కంపెనీ బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్‌లో శనివారం ఈ నూతన వాహన ప్రారంబోత్సవ కార్యక్రమాన్నిఅట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్బంగా షోరూం సేల్స్ మేనేజర్ జి.హరికృష్ణ మా ట్లాడుతు కమర్షియల్ రంగంలో సరికొత్త ఒరవడిని ఈ నూతన బొలెరో మ్యాక్స్ పికప్ తీసుకురా నుం దనటంలో సందేహం లేదన్నారు. గతంలో ఉన్న వాహనాన్ని పూర్తిగా అభివృది చేసి ఈ నూతన పికప్‌ను మార్కెట్‌లోకి విడుదల చేయటం జరిగిందని, విడుదల చేసిన అనతి కాలంలోనే వినియోగదారులనుండి విశేష స్పందన లబిస్తుందన్నారు. పోటీ రంగంలో ఇతర పోటీ దారులకు ఏమాత్రం తగ్గన్ని విధంగా అన్నీ సౌకర్యాలను ఈ వాహనంలో కల్పిస్తూ అత్యల్ప ధరలల్లో అదుబాటులోకి తెచ్చామన్నారు. హెవీ డ్యూటీ సిరీస్, సిటీ ఫ్రెండ్లీ సిరీస్ రెండు సిరీస్ లలో లబించే ఈ వాహనం ప్రారంభ ధర 8లక్షలనుండి అత్యధికంగా రూ.10.60లక్షల వరకు ఉంటుందన్నారు. ఆటోమేటిక్ సీట్ అడ్జెస్ట్‌మెంట్, 10 అగుడుల లోడింగ్ కెపాసిటి , జీపిఎస్, న్యావిగేషన్ వంటి అధ్యాధునిక సాంకేతికతను ఈ వాహన తయారీలో వినియోగించటం జరిగిం దన్నారు. తమ షోరూం వాహనాల సేల్స్‌తోపాటూ వినియోగదారులకు నమ్మకమైన సర్వీసు అందించటంలో కూడా అగ్రగామిగా ఉందని, అందరూ తమ వాహనాలను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఎజన్సీస్ భాగస్వామి వై.సంజయ్, సిఎన్‌జి గ్యాస్ సీనీయర్ అధికారి పి.శ్రీసుష్మ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి ఫలితాలో రత్నం హవా



**బుచ్చి మే 6 ప్రభాతవార్త** పదోతరగతి పరీక్షా పలితాలలో రత్నం ఇంగ్లీషు మీడియం హైస్కూల్ బుచ్చిరెడ్డి పాలెం విద్యార్దిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎం సుమేధ 586 మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. అలాగే,580,576,573 మార్కులను కొంత మంది విద్యార్థులు సాధించారు. 5 వందల మార్కులకు పైగా 20 మంది విద్యార్దిని విద్యార్థులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్దిని, విద్యార్థులకు ప్రిన్సిపల్ బి ప్రదీప్‌రాజు అభినందనలు తెలిపారు.

# పంతం నెగ్గించుకున్న బాలినేని

## - ఒంగోలు డీఎస్పీగా నారాయణస్వామిరెడ్డి, దర్శి డీఎస్పీగా అశోక్‌రెడ్డి నియామకం

**ఒంగోలు క్రైమ్, మే6, ప్రభాతవార్త** పోలీసు శాఖలో సబ్ డివిజన్ పోలీసు అధికారుల బదిలీలను చేపట్టిన డీజీపీ రాష్ట్ర వ్యాప్తంగా 50మందిని బదిలీలు నియామకాలు చేపడుతూ డీఈపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా ప్రకాశం జిల్లా పరిధిలోని ఒంగోలు, దర్శి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పాటు ఒంగోలు నుండి బదిలీ అయిన డీఎస్పీ కూడా ఉన్నారు. ఒంగోలు డీఎస్పీ బదిలీ, కొత్తవారి నియామకం వివాదాస్పదమైంది. ప్రభుత్వం ఒంగోలు డీఎస్పీగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న టి.అశోక్ వర్ధన్‌ను నియమించింది. ఈ నియామకం విషయంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇప్పటి వరకు ఒంగోలు డీఎస్పీగా యు.నాగరాజు వ్యవహరిస్తున్నారు. ఆయన స్థానంలో నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న హరినాథ్‌రెడ్డి ఒంగోలు పోస్టింగ్‌పై దృష్టి సారించారు. ఆయనకు మాజీ మంత్రి బాలినేని ఆశీస్సులు ఉన్నాయనే ప్రచారం సాగింది. ఈకోవలోనే నాగరాజు బదిలీ అవుతారని, ఆయన స్థానంలో హరినాథరెడ్డి వస్తారనే ప్రచారం పోలీసు వర్గాల్లో గత ఆరు నెలలుగా సాగుతోంది. ఎప్పటికప్పుడు డీఎస్పీల బదిలీలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఇతంలోనే అనూహ్యంగా ఒకేసారి 77మంది డీఎస్పీలకు స్థానచలనం కలిగింది. అందులో భాగంగా ఒంగోలు డీఎస్పీగా అశోక్‌వర్ధన్‌రెడ్డిని కేటాయించారు. ఈ వ్యవహారం మాజీ మంత్రి బాలినేని తీవ్ర కలవరపాటుకు గురిచేసింది. తనకు కనీస సమాచారం ఇవ్వకుండా, తాను ప్రతిపాదించిన డీఎస్పీని ప్రతిపాదనలోకి తీసుకోకుండా సజ్జల, వైవీ సూచనలతో ఆయనను నియమించారంటూ బాలినేని తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలోనే పార్టీ సమన్వయకర్త పదవికి రాజీనామ చేశారు. బుజ్జగింపు చర్యల్లో భాగంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డితో ఇటీవల సాగిన భేటీలో ఒంగోలు డీఎస్పీ నియామకాన్ని ప్రధానంగా తెరపైకి తెచ్చినట్లు సమాచారం. అప్పటికే డీఎస్పీ బదిలీ చేస్తూ ఆ స్థానంలో టి.అశోక్‌వర్ధన్‌ని ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో అశోక్‌వర్ధన్ తప్పనిపరిస్థితిల్లో ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టడం అప్పటి దాకా బాధ్యతలు నిర్వహించిన ఉప్పుటూరి నాగరాజు బాధ్యతలు నుంచి రలీవ్ అయ్యాడు. ఇక్కడే ఉన్న ట్విస్ట్ ఎదరిని అయోమయంలో పడేసింది. ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన క్షణాల్లోనే ఆయనకి ప్రభుత్వం పెద్దల నుంచి వచ్చిన మౌఃక ఆదేశాలతో ఆయన విధులకు దూరంగా ఉన్నారు. ఇంతలోనే పలు రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్న నేపథ్యంలో తాజాగా డీజీపీ చేసిన ఆదేశాలతో కొత్త వారికి స్థానం దక్కింది. ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌వర్ధన్‌రెడ్డిని ఒంగోలు నుండి దర్శి డీఎస్పీగా బదిలీ చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా దర్శి డీఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న వి.నారాయణస్వామిరెడ్డిని ఒంగోలు డీఎస్పీగా నియమిస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఒంగోలు డీఎస్పీగా పనిచేస్తూ వెయిటింగ్‌లో ఉన్న ఉప్పుటూరి నాగరాజును మచిలీపట్నం దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీగా బదిలీ చేశారు.

# భారీగా డిఎస్పీల బదిలీలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో దాదాపు 50మంది డీఎస్పీలను బదిలీలు చేస్తూ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.వీరిలో వెయిటింగ్‌లో ఉన్న 24 మంది డిఎస్పీలను వేరే వ్వరు చోట్ల పోస్టింగ్ ఇస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేసారు.బదిలీలతో పాటు పోస్టింగ్ వచ్చిన డీఎస్పీలు తక్షణం విధుల్లో చేరాలని డీజీపీ తన ఆదేశాల్లో స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఇటీవల ఐపీఎస్‌లతో కలిపి సుమారు 85మంది డీ ఎస్పీలను,ఎఎస్పీలను,ఏసీపీలను బదిలీ చేసారు.తాజా ఉత్తర్వుల్లో వారిలో కొందరికి వేరే చోటికి బదిలీ చేసారు. ఒంగోలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌వర్ధన్‌ను మళ్ళీ బదిలీ చేసి దర్శి డీఎస్పీగా నియమించారు.ఒంగోలు డీఎస్పీగా నారాయణస్వామిరెడ్డిని నియమించారు.మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డిడ అబ్లిగేషన్‌గా పేర్కొన్న హరినాథ్‌రెడ్డిని అనంతపురం పీటీసీకి బదిలీ చేసారు.కనిగిరి డిఎస్పీగా రామరాజును నియమించారు.అమలాపురం ఎస్డీపీవోగా అంబికా ప్రసాద్,ఏసీబీ డిఎస్పీగా ఉన్న ఎస్ఆర్‌కె ప్రసాద్‌ను రామచంద్రాపురం ఎస్డీపీవోగా,మార్కాపురం డీఎస్పీ కిశోర్‌కుమార్‌ను రాజమహేంద్రవరం ఈస్ట్ డీఎస్పీగా బదిలీ చేసారు.రామచంద్రాపురం డీఎస్పీ అంబికా ప్రసాద్‌ను అమలాపురం,ఏసీబీ డీఎస్పీ టీఎస్ఆర్‌కె ప్రసాద్‌ను రామచంద్రాపుకం,పోలవరం ఎస్డిపీవో బి,మహేశ్వరరెడ్డిని తిరిఇ విజయవాడ పశ్చిమ ఏసీపీగా నియమించారు.వెయింటింగ్‌లో వున్న ఎన్,సత్యానందనాన్ని పత్తికొండ ఎస్డీపీవోగా నియమించారు.అక్కడి ఎస్డిపీవోను పోలవరానికి బదిల చేసారు.ఏసీబీ డిఎస్పి ఎన్,నాగరాజును జమ్మలమడుగు బదిలీ చేసారు.కోస్టల్ సెక్యూరిటీ నార్త్ డీఎస్పీ ఆర్.గోవిందరావును విజయనగరం ఎస్డిపివోగా బదిలీ చేసారు.అక్కడి డిఎస్పీ ఎన్,కాళీదాస్‌ను కోస్టల్ సెక్యూరిటీ నార్త్‌కి బదిలీ చేసారు.పీటీసీ డిఎస్పీ టి.శ్రీనివాసులను ధర్మవరం ఎస్‌డిపివోగా నియమించారు.వెయింటింగ్‌లో ఉన్న ఈ,శ్రీనివాసులను ఏలూరు పట్టణ ఎస్‌డీపీవోగా నియమించారు.విశాఖ సిటి ట్రాఫిక్ ఏసీపీ సి.శరత్‌కుమార్‌ను తాడేపల్లిగూడెం ఎస్‌డిపివోగా నియమించారు.రాజంపేట ఎస్‌డిపివో జి,శివభాస్కర్‌రెడ్డిని కుప్పం ఎస్‌డిపివోగా నియమించారు.విజయవాడ పశ్చిమ ఏసీపీ బి.జనార్ధనరావును తెనాలి ఎస్‌డీపీగా నియమించారు. వేయింటింగ్‌లో ఉన్న పి.శ్రీధర్‌ను బొబ్బిలి ఎస్‌డిపివోగా.కెవి మహేష్‌ను నరసరావుపేట ఎస్‌డీపీవోగా నియమించారు.వెయిటింగ్‌లో ఉండి పోస్టింగ్‌లు లభించిన మరి కొంతమంది డీఎస్పీల వివరాలు తెలియవలసి ఉంది.

### ఆర్-5 జోన్‌పై సుప్రీం కోర్టును ఆశ్రయించిన అమరావతి రైతులు

విజయవాడ,అమరావతి రైతులు ఆర్-5 జోన్‌పై వేసిన పిటిషన్ ఏపీ హైకోర్టు తిరస్కరించిన క్రమంలో వారు మరో సారి సుప్రీంకోర్టును ఆ శ్రయించారు.ఆర్-5 జోన్‌లో సీఆర్డీఏ పరిధిలోనే వేరే ప్రాంతం వారికి ఇళ్ళ స్థలాల కేటాయింపుపై ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు ఇచ్చింది.సీఆర్డీఏ పరిధిలోని ఈ భూముల్లో ఇళ్ళ స్థలాల కేటాయింపును అమరావతి ఉద్యమ రైతులు వ్యతిరేకించారు.దీనిపై వారు ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసారు.ప్రభుత్వ ఉత్తర్వులపై మధ్యాంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఇందుకు ఏపీ హైకోర్టు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చింది.రైతుల పిటిషన్‌ను కొట్టివేసింది.సీఆర్డీఏకు అప్పగించిన భూముల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే రైతులకు అభ్యంతరం ఏమిటని ప్రశ్నించింది. రైతులు పిటిషన్ విచారణ సందర్భంలో ఏపీ హైకోర్టు అమరావతిలో పేదలకు భూములను కేటాయించడంపై స్టేని కోరింది.ఇందుకు హైకోర్టు నిరాకరించడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

# తడిసిన ధాన్యం తక్షణమే కొనండి

≫పించారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా కోసిన పంట పూర్తిదగా తడిసి,ధాన్యం మొలకెత్తాయని, కోయాల్సిన పంటలు అన్ని నేలవారాయని అన్నారు. ప్రభుత్వం తగినన్ని సంచులు ఇవ్వకుండా ఆర్‌బికె ద్వారా ధాన్యాన్ని మిల్లుకు తరలించమని చెబుతున్నదని,అయితే అక్కడ మిల్లర్లు తేమ శాతం పేరుతో తమ వద్ద వేలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం,అధికారులు పట్టించుకోకపోవడంతో మిల్లర్లు ఇష్టారాజ్యాంగా మారిందని వారు ఆరోపించారు. పంట పూర్తిగా మొలకెత్తడంతో తమ బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన చెందారు.రైతుల భాధలు విన్న చంద్రబాబు మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుండి ధాన్యాం కొనుగోలు ప్రారంభించాల్సి ఉన్నదని, ప్రభుత్వం అర్ధంలేని విదానాలతో కాలయాపన చేయడంతో రైతులు వర్షాలు భారీన పడ్డారని ఆయన అన్నారు.ఒక పక్క ధాన్యం నిలువచేసే గోదాములు లేవని,కావాల్సినన్ని గోనె సంచులు లేవని, తడిసి దాన్యాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక మిల్లులకు తరలిస్తే,మిల్లర్లు వేలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నరని అన్నారు.ఇది పూరి _గా ప్రభుత్వ వైఫల్యమని,ఇది రైతు దగా ప్రభుత్వం అని,ఈ ప్రభుత్వం రైతుల పట్ల శాపంగా మారిందని ఆరోపించారు.మా పంట మునిగింది పరిహారం ఇవ్వండని రైతులు అడుగుతుంటే తిరిగి రైతులు వద్ద తిరిగి తేమ పేరుతో డబ్బులు కట్టించుకోవడం ఏంటని ప్రశ్నించారు. తడిసిన దాన్యాన్ని తేమ శాతంతో సంబందం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల ధీన స్దితిని ఆదారంగా చేసుకుని తక్కువ ధరకు కొనగోలు చేస్తున్న,రైతులు నుండి ఎదురు డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం రైతాంగనికి న్యాయం చేయకపోతే రైతాంగం పోరుబాటకు సిద్దం కావాలని డిమాండ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో నారాయణ ఏకఛత్రాధిపత్యం!




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే6**: ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్‌సి-2022-23 ఫలితాల్లో నారాయణ జైత్రయాత్ర కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. 597,597,596,596, 595, 595,595,594(8 మంది),593(10 మంది), 591(27 మంది),590 ఆపైన 89 మంది, 580 ఆపైన 668 మంది, 570 ఆపైన 1460 మంది సాధించారని నారాయణ విద్యాసంస్థల మేనేజేంగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,పి. శరణి నారాయణ తెలిపారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో 100కి 100 మార్కులు 598 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. 37 బ్రాంచీలలో 100శాతం పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. ఏటేటా నారాయణ తన ఫలితాలను తానే అధిగమించటం నారాయణకు ఆనవాయితీగా మారిందన్నారు. ఈ ఘన సాధించిన విద్యా సంస్థ ఆంధ్రప్రదేశ్ నారాయణ తప్ప మరొకటి లేదన్నారు. అదే విధంగా గ్రేడ్ పాయింట్ అయినా, మార్కులైనా పదవ తరగతి ఫలితాల్లో నారాయణే నెం.1 అని తెలిపారు. నారాయణ పటిష్ట ప్రణాళికకు, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అదే సమయంలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజు వారి సిలబస్‌లో భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సీఓ-స్పార్క్, ఒలింపియాడ్, మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘన విజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ,రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యాబోధన,విశిష్టమైన ప్రోగ్రామ్స్,మైక్రోషెడ్యూల్, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు కారణంగానే నారాయణ నిరంతరాయంగా విజయాలు కొనసాగిస్తోందన్నారు. ఇంతటి అద్భుత విజయాలకు కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నారాయణ డైరెక్టర్స్ అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల కోసం కస్తూర్బా టీచర్లను పర్మనెంట్ చేయాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 6, ప్రభాతవార్త:** లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కస్తూర్బా పాఠశాలలో పర్మినెంట్ టీచర్లను తీసుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 937 మంది కస్తూర్బా పాఠశాలల టీచర్లను కాంట్రాక్ట్ టీచర్ల్లుగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది శనివారం సైఫాబాద్‌లోని పాఠశాల విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో రాష్ట్రం నలు మూలల నుంచి వచ్చిన టీచర్లు పాల్గొన్నారు. ఈ ముట్టడికి నిరుద్యోగ జాక్ చైర్మన్ నీల వెంకటేష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ నాయకత్వం వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రసం గిస్తూ రెండేళ్ల క్రితం కస్తూర్బా పాఠశాలల్లో 937 మంది టీచర్లను ప్రభుత్వం మెరిట్ ఆధారంగా భర్తీ చేయడం జరిగిందన్నారు. వీరికి రాత పూర్వకంగా ఏలాంటి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వకుండా కేవలం మౌఖికంగా విధుల్లోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరిని ప్రతి ఏడాది మార్చి మాసంలో తొలగించి తిరిగి ఆగస్టు నెలలో తీసుకోవడం జరుగుతున్నదని, 2021 నవంబరు నుంచి పనిచేస్తున్న వీరిని యధాతదంగా కొనసాగించాలని, సమాన పనికి సమానవేతనం అన్న నిబంధల ప్రకారం వీరికి కనీసం పనిదినాలకు సరిపడ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

- విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడిలో ఆర్.కృష్ణయ్య డిమాండ్



విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడిలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య

గత జనవరి మాసం నుంచి వర్క్ ఫ్రమ్ హోం డ్యూటీ, డే బై డే డ్యూటి చేసిన వారికి కేవలం 7 రోజులు మాత్రమే వేతనం చెల్లించడం దారుణమన్నారు. వీరిని తాత్కాలిక పోస్టులలో మళ్ళి తాత్కాలిక ఉగ్యోగులుగా నియమించరాదన్నారు. ఒక వైపు సిఎం కెసిఆర్ మన ఊరు-మన బడి పథకం కింద ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడానికి విద్యా ప్రమాణాలు పెంచడానికి 7,200 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారని కాని విద్యా శాఖాధికారులు టీచర్లను తొలగిస్తూ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మానవతా దృక్పథంతో పరిశీలించి విద్యార్థుల విద్యా బోధనకై 937 మంది టీచర్లను తక్షణమే విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని, అంతేకాకుండా రాష్ట్రంలోని వివిధ పాఠశాలలో ఖాళీగా ఉన్న 50 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అవినీతి ఎమ్మెల్యేలను, ఐఎఎస్ అధికారులను తక్షణమే విధుల్లోంచి తొలగించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ ముట్టడిలో బిసి నాయకులు భూపేష్‌సాగర్, జిల్లపల్లి అంజి, అనంతయ్య, ప్రభాకర్‌రెడ్డి, నాని, మధుసూదన్‌రావు, టీచర్లు శకుంతలాదేవి, వి.కుమారి, ఎం.రాణి, డి.రాజశ్రీ, పి.మంజుల, ఉపేంద్ర, సునిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు విద్యా శాఖ కమీషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.

# ప్రశాంతంగా ముగిసిన టిఎస్‌ఆర్‌జెసి ప్రవేశపరీక్ష

### పరీక్షకు 49,836 మంది హాజరు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్‌ఆర్‌జేసీ సెట్-2023 పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించినట్టు సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 35 ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 59,340 మంది విద్యార్థులు టీఎస్ ఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 55,232 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోగా.. వారిలో 49,836 మంది పరీక్షకు హాజరైనట్టు రమణకుమార్ తెలిపారు. ఈ యేడాది ఏప్రిల్‌లో 10వ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు కూడా పరీక్ష రాయడానికి అవకాశం కల్పించినట్టు రమణ కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బంది రాకుండా ప్రశాంతంగా పరీక్షను నిర్వహించినట్టు తెలిపారు. 15 రోజుల్లో టీఎస్ ఆర్‌జేసీ ఫలితాలను విడుదల చేయనున్నట్టు రమణకుమార్ చెప్పారు.

# వార్డు కమిటీలను స్థానికులతో ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** అధికారులతో నడిచే ప్రస్తుత వార్డు కార్యాలయాల స్థాపనను నిలిపివేసి వాటి స్థానంలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి తాజాగా మంత్రికి లేఖ రాశారు. ప్రతి వార్డులో స్థానికులతో వార్డు కమిటీలు వేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందన్నారు. ఇక జిహెచ్‌ఎంసిలోని ప్రతీ వార్డులో స్థానికులు, మహిళలు, నిష్ణాతులు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో వార్డు కమిటీ నియమించాలని చెప్పారు. వార్డు కమిటీలు జిహెచ్‌ఎంసికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తాయని, మున్సిపల్ పాలనలో పారదర్శకత, పనుల్లో అవినీతి అరికట్టడం వంటి వాటిని వార్డు కమిటీలు నిర్వహిస్తాయన్నారు. అయితే జిహెచ్‌ఎంసి ఎన్నికలు జరిగి మూడేళ్లయినా వార్డు కమిటీల నియామకంపై ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

# పన్నుల ఆదాయాన్ని పెంచాలి

- సంక్షేమ పథకాలకు ఇదే ఆధారం
- వాణిజ్య పన్నుల మేధోమథనంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ఆదాయాన్ని పెంచాలని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు సూచించారు. ఇందుకుగాను నిర్ణయించిన లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. గత 2022-23లో 72,564 కోట్ల రూపాయల మేర పన్నుల వసూలు చేసి లక్ష్యాన్ని సాధించడంలో చరిత్ర సృష్టించారని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖ ఆదాయాన్ని పెంపుదల చేసే విషయమై హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన మేధోమథన సదస్సులో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 85,413 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని తెచ్చుకునేందుకు నిర్ధారించిన లక్ష్యాలను అధికమించాలన్నారు.

దేశంలోని ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు వ్యయం చేయాల్సి వస్తోందని చెప్పారు. ఈ నిధుల సమీకరణలో వాణిజ్య పన్నులదే సింహభాగమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవడం అనేది పన్నుల ఆదాయంపైనే ఆధారపడి ఉందన్నారు. మిషన్ భగీరథ, రైతు బంధు, పశువుల అంబులెన్స్, మెడికల్ కాలేజీలు ఇలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశానికి మోడల్‌గా నిలుస్తున్నాయని చెప్పారు. ప్రతీ రూపాయి అట్టడుగు వర్గాల కోసం వినియోగించబడుతోందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్వంత ఆదాయ వృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వివరించారు. కేంద్రం నుండి సెస్ తీసుకోని ఏకైక రాష్ట్రం మందేనని తేల్చిచెప్పారు. తలసరి ఆదాయం 1,12,162 రూపాయల నుండి 2,65,942 రూపాయలకు చేరుకుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొలమానమన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యర్శి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- సినీకార్మికుల సమస్యలు పరిష్కరించండి
- మంత్రి తలసానితో టిఎస్ సినిమా సంఘాల భేటీ



**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, తెలంగాణ సినిమా అండ్ టివీ స్టిల్ ఫొటోగ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు హైదరా బాద్‌లో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో శనివారం ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణా కర్‌రెడ్డి, మూర్తి, స్టిల్ ఫొటో గ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కర్ణేకోట వెంకటేశ్‌తో కూడిన ప్రతినిధి బృందం భేటీ అయి తాము ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించింది. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తెలంగాణ కార్మికులకు న్యాయం జరగడం లేదన్నారు. తమ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో అనుబంధంగా ఉందన్నారు. అంతేకాకుండా తమకు 22 క్రాఫ్ట్ యూనియన్‌లు సైతం అనుబంధంగా ఉండి దాదాపు 7 వేల మంది సభ్యులను కలిగి ఉన్నట్లు చెప్పారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించారని, అయితే అదే సమయంలో తెలంగాణకు చెందిన తమకు మాత్రం మొడిచెయ్యి చూపి అన్యాయం చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తమకు చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అలాగే తెలంగాణకు చెందిన అన్ని సినిమా యూనియన్ల వారికి పని కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ సినిమా కార్మికులకు పని కల్పించాలని 2018 సంవత్స రంలో జీవో విడుదలైనా, వివక్షతతో తెలంగాణ సినిమా కార్మికులకు పని చెప్పకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మంత్రి కలిసిన ఈ ప్రతినిధి బృందంలో చిత్ర పరిశ్రమకు చెందిన తెలంగాన సినీ కార్మిక సంఘాల నేతలు పలువురు ఉన్నారు.

# దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌లు

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దివ్యాంగులకు ట్యాబ్ ట్యాబ్‌లు ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. అర్హులైన వారికి వీటిని అందచేయనుంది. ఇందుకు అర్హులైన దివ్యాంగుల జాబితాలను రూపొం దించేందుకు సంబంధిత అధికారులు సిద్ధమవుతున్నారు. మరోపక్క సదరన్ క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు సర్టిఫికెట్లను అందచేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అంతేకాకుండా చక్రాల కుర్చీలను పంపిణీ చేయాలని తెలిపింది. ఇందుకుగాను వారికి అనుకూలంగా ఉండేవిధంగా కొత్తరకం బ్యాటరీ సైకిళ్లను తయారు చేయించాలని పేర్కొంది.

## మినీమహానాడుకు పార్టీ శ్రేణులు

# అధిక సంఖ్యలో తరలిరావాలి

- ములుగులో 9న మినీమహానాడు
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాక
- పార్టీ రాష్ట్ర పరిశీలకుడు అజ్మీర రాజునాయక్



**ములుగు, మే 6, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 9 ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో నిర్వహించే మినీమహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమా నులు హాజరై విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు అజ్మీర రాజు నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో శనివారం టిడిపి అసెంబ్లీ నియోజక వర్గాల ఇంచార్జీలతో కొండపల్లి రాంచందర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రాజు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమంతో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారని వివరించారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి క్యాడర్‌ను ఆయన ఏకం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. మినీ మహానాడు కార్యక్రమం విజయవంతానికి ఆయా నియోజకవర్గ ఇంచార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు ఇంచార్జీ ఏర్ల వెంకన్న, మహబూబాబాద్ ఇంచార్జీ భూక్య సునీత మంగీలాల్, నర్సంపేట ఇంచార్జీ అడప నర్సింగ రావు, డోర్నకల్ ఇంచార్జీ దారావత్ వెంకటేశ్ నాయక్, ఇల్లందు ఇంచార్జీ ముద్రగడ వంశీ, పినపాక ఇంచార్జీ మాధవీలత, భద్రాచలం ఇంచార్జీ ఈసం శశిధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేష్, ములుగు జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు సలీం, అఃల్ తదితరులు పాల్గొన్నారు.

# చేపాక్‌లో ముంబయిని చిత్తుచేసిన చెన్నై



## ఆరువికెట్ల తేడాతో ముంబయి జట్టు ఓటమి

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా 29వ మ్యాచ్‌లో చెన్నైజట్టు సులువుగా విజయం సాధించింది. ఆల్‌రౌండ్‌షోతో ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసింది. 140 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన చెన్నై సూపర్‌కింగ్స్ సులువుగా లక్ష్యంఛేదించింది. 140 పరుగుల టార్గెట్‌ను 17.4 ఓవర్లలోనే ఊదేసింది. ఆరువికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల టేబుల్‌లో ఈ విజయంతో రెండోస్థానానికి చెన్నైజట్టుచేరింది. జట్టులోని బ్యాటర్లలో దేవాన్ కాన్వే 42 బంతుల్లో 44 పరుగులు చేసాడు. రుతురాజ్‌గైక్వాడ్ 16 బంతుల్లో 30 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, రెండుసిక్సర్లతో రాణించాడు. శివమ్‌దూబే 18 బంతుల్లో 26 పరుగులు మూడుసిక్సర్లతో సాధించాడు. నాటౌట్‌గా నిలిచి చెన్నైకి విక్టరీని అందించాడు.

ముంబయి బౌలర్లలో పియూష్‌చావ్లా రెండు వికెట్లతో సత్తా చాటాడు. ట్రిస్టన్ స్టబ్స్, ఆకాశ్‌మధ్వాల్‌కు చెరోవికెట్ లభించింది. 140 పరుగుల సాధారణ టార్గెట్‌తో బరిలోకి దిగిన సిఎస్కె ఓపెనర్లు రుతురాజ్ గైక్వాడ్, దేవాన్ కాన్వేలు అదిరిపోయే బోణీచేసారు. నాలుగు ఓవర్లలోనే 46 పరుగులుచేసారు. రుతురాజ్ దూకుడుతో ఆడగా దేవాన్‌కాన్వే యాంకర్‌గా వ్యవహ రించాడు. ఈజోడీని ముంబయి జట్టు పియూష్‌చావ్లా బ్రేకులువేసాడు. 30 పరుగుల తర్వాత రుతురాజ్‌గైక్వాడ్‌ని ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన రహానే కూడా దూకుడుగా ఆడాడు. దీనితో లక్ష్యఛేదనలో దూకుడు చూపించిన చెన్నై అదేతీరులో కొనసాగింది. 21పరుగులుచేసిన తర్వాత రహానె చావ్లా బౌలింగ్‌లో క్రీజును వీడాడు. 81 పరుగులవద్ద రెండో వికెట్‌ను చెన్నై కోల్పోయింది. తర్వాత వచ్చిన రాయుడు సిక్సర్‌కొట్టి దూకుడు చూపించాడు. వెంటనే ట్రిస్టన్ స్టబ్స్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. రాయుడు 12 పరుగులు మాత్రమేచేసాడు. తర్వాత వచ్చిన శివమ్ దూబే వరుస సిక్సర్లతో లక్ష్యం మరింత చేరువచేసాడు. దేవాన్‌కాన్వే 44 పరుగులుచేసి ఆకాష్ మధ్వాల్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. చివరిలో శివమ్‌దూబే తన దూకుడుతో చెన్నైకి సువులైన విజయం అందించాడు. ఈ విక్టరీతో చెన్నైజట్టు పాయింట్ల పట్టికలో రెండోస్థానంలోకి మారింది. అంతకుముందు ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్‌లో ఎనిమిది వికెట్లనష్టానికి 139 పరుగులుచేసింది.

ముంబయి బ్యాటర్లలో నేహాల్ వధేరా 51 బంతుల్లో 64 పరుగులుచేసారు. ఎనిమిదిఫోర్లు ఒక సిక్సర్‌సాధించాడు. సూర్యకుమార్‌యాదవ్‌ఖ 22 బంతుల్లో 26 పరుగులు మూడు ఫోర్లు సాధించాడు. మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. చెన్నై బౌలర్లలో మతీషా పతిరణా మూడు వికెట్లతో దుమ్మురేపాడు. దీపక్‌చాహర్ తుషార్‌దేశ్‌పాండే చెరోరెండు వికెట్లతో సత్తా చాటారు. రవీంద్రజడేజా ఒక వికెట్‌తీసాడు.




## రన్‌మెషిన్ కింగ్ కోహ్లీ
# చరిత్రాత్మక రికార్డు
### ఏడువేల పరుగులు సాధించిన తొలి బ్యాటర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ చరిత్రాత్మక రికార్డుసాధించాడు. ఢిల్లీ కేపిటల్స్‌తో అరుణ్‌జైట్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 18 బంతుల్లో 19 పరుగులుచేసిన కోహ్లీ ఐపిఎల్‌లో ఏడువేల పరుగులుచేసిన తొలితి బ్యాటర్‌గా నిలిచాడు. మ్యాచ్‌కి ముందు 6988 పరుగులు రికార్డుతో ఉన్న కోహ్లీ పవర్‌ప్లే ముగిసేలోపే మూడు బౌండరీల సాయంతో ఈరికార్డుసాధించాడు. ఐపిఎల్ 2023 సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న విరాట్‌కోహ్లీ ఇప్పటికే ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో 376 పరుగులుచేసాడు. ఇందులో ఐదు అర్థసెంచరీలు ఉండటం గమనార్మం. ఓవరాల్‌గా 233 మ్యాచ్‌లు ఆడి 129.53 స్ట్రైక్‌రేట్‌తో ఏడువేల పరుగులు కోహ్లీసాధించాడు. వీటిలో ఐదు సెంచరీలు ఉంటే 614 ఫోర్లు, 229 సిక్సర్లున్నాయి. ఓవరాల్‌గా ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలోకోహ్లీ తర్వాత శిఖర్‌ధావన్ 6536, డేవిడ్ వర్నార్ 6189, రోహిత్‌శర్మ 6063, సురేశ్‌రైనా 5528, ఎబిడివిలతియర్స్ 5162, మహేంద్రసింగ్‌దోనీ 5054, టాప్‌ఏడుర్యాంకుల్లో ఉన్నారు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుంటే మొదటిసీజన్‌నుంచి కూడా బెంగళూరు టీమ్‌కే విరాట్‌కోహ్లీ ఆడుతున్నాడు. 16 ఏళ్లఐపిఎల్‌చరిత్రలో ఇలా ఒకే టీమ్‌కి అన్ని సీజన్లు ఆడిన ఏకైక ప్లేయర్ కోహ్లీయేకావడం గమనార్హం.



## ఘర్షణలో నాదేమీ తప్పులేదు: కోహ్లీ

**న్యూఢిల్లీ:** లక్నోసూపర్‌జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం గ్రౌండ్‌లోజరిగిన ఘర్షణలో జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్, ఆర్సీబీ కెప్టెన్ విరాట్ కోహ్లీల మధ్యజరిగిన ఘర్షణకు సంబంధించి ఇరువురినీ బిసిసిఐమందలించింది. ఐపిఎల్ నిబందనలమేరకు నూరుశాతం మ్యాచ్‌ఫీజు కోత విధించారు. అయితే వివరణ కోరిన బిసిసిఐకి విరాట్‌కోహ్లీ తనతప్పేమీలేదని వివరణ ఇచ్చాడు. బిసిసిఐలో పలువురికి కోహ్లీ లేఖలు రాసాడని తెలుస్తోంది. ఈ ఘర్షణకు సంబంధించి తనది ఎంతమాత్రం తప్పులేదని వివరించినట్లు సమాచారం. అయితే గ్రౌండ్‌లో కోహ్లీ చాలా ఉద్రేకంగా కనిపించినట్లు లక్నో జట్టు సభ్యులు పలువురు ఆరోపించిన సంగతి తెలిసిందే. తన వివరణలో తాను ఎవరినీ కించపరిచే వ్యాఖ్యలు చేయలేదని, తనపై ఇంత భారీ మొత్తం జరిమానా విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని కోహ్లీ అన్నాడు. ఈ ఘర్షణలో కోహ్లీగంభీర్ ఇద్దరిమధ్య వాగ్వాదాన్ని లెవెల్2 నిబంధనలు ఉల్లంఘించినట్లు బిసిసిఐ భావించింది. ఈ ఫైన్‌ను కట్టనక్కర్లేదని తామే దీన్ని చెల్లిస్తామని ఆర్సీబీ యాజమాన్యం స్పష్టంచేసినట్లు చెపుతున్నారు.

## ఐపిఎల్‌లో రోహిత్‌కు కలిసిరాని లక్



**చెన్నై:** ఐపిఎల్ 2023లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ చెత్తరికార్డు సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో చేపాక్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో మూడోస్థానంలో బ్యాటింగ్‌కి వెళ్లిన రోహిత్‌వర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన మహేంద్రసింగ్ ధోనీ ఫీల్డింగ్ ఎంచుకోగా ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్‌ని ఓపెనర్లుగా కామెరూన్‌గ్రీన్ ఆరు, ఇషాన్‌కిషన్ ఏడు పరుగులతో ఆరంభించారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే గ్రీన్ ఔట్‌కాగా తర్వాతరోహిత్‌శర్మ క్రీజులోకి ఎంట్రీ ఇచ్చాడు. సాధారణంగా ఓపెనర్‌గా వచ్చే రోహిత్‌శర్మ ఐపిఎల్ 2023సీజన్‌లో ఘోరంగా విఫలం అయ్యాడు. దాంతో ఈరోజుమ్యాచ్‌లో బ్యాటింగ్‌స్థానాన్ని మూడుకు మార్చుకున్నాడు. కానీ మ్యాచ్‌లోమూడు బంతులే ఆడిన రోహిత్‌శర్మ టీమ్ స్కోరు 14వద్దనే దీపక్‌ఛాహర్ బౌలింగ్‌లో రవీంద్ర జడేజాకి సింపుల్ క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. ఐపిఎల్‌లో 16వ సారి డకౌట్‌గా రోహిత్ వెనుదిరిగాడు. 16 ఏళ్ల టోర్నీ చరిత్రలో అత్యధికసార్లుడకౌట్ అయిన ప్లేయర్‌గానిలిచాడు. రోహిత్‌శర్మ తర్వాత ఈ డకౌట్ రికార్డులో సునీల్‌నరేన్, మన్‌దీప్‌సింగ్, దినేశ్‌కార్తీక్‌లున్నారు. ఈ మగ్గురూ 15 సార్లు ఇప్పటికే డకౌట్‌గా వెనుదిరిగారు. దీపక్‌చాహర్ బౌలింగ్‌లో రోహిత్ ఔట్ కావడం వరుసగా ఇది మూడోసారి చాహర్ బౌలింగ్‌లో 49 బంతులు ఎదుర్కొన్న రోహిత్ 1122.44 స్ట్రైక్‌రేట్‌తో 60 పరుగులేచేసాడు. ఇందులో 20బంతులు డాట్‌కాగా తొమ్మిది బౌండరీలున్నాయి. రోహిత్ బ్యాటింగ్ ఆర్డర్‌మారినా లక్‌మాత్రం కలిసిరాలేదు.

## ఢిల్లీజట్టును వీడిన అన్రిచ్‌నోర్జే



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023లో ఢిల్లీకేపిటల్స్‌కు బిగ్‌షాకన తగిలింది. ఆజట్టుప్రధాన బౌలర్ అన్రిచ్‌నోర్జే జట్టును వీడాడు. తన స్వదేశం దక్షిణాఫ్రికాకు బయలుదేరి వెళుతున్నాడు. ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కుకూడా అతడు అందుబాటులో ఉండటంలేదు. అత్యవసర వ్యక్తిగత కారణాలతో నోర్జె స్వదేశానికి వెళుతున్నట్లు ఢిల్లీకేపిటల్స్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. ఈసీజన్‌లో ఇప్పటివరకూ ఎనిమిదమ్యాచ్‌లు ఆడిన ఎన్రిచ్‌నోర్జే ఏడు వికెట్లను తీసాడు. 2/20 ఆతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్. చ8.24 ఎకానమీరికార్డుచేసాడు. మొత్తంగా ఐపిఎల్‌లో 50 వికెట్లు తీసాడు. 38 మ్యాచ్‌ల్లో ఆతడు ఈ ఘనట సాధించాడు. 33 పరుగులు ఇచ్చిమూడు వికెట్లుతీసాడు. ఐపిఎల్‌సీజన్‌మొత్తానికి ఇదే ఆతని బెస్ట్ బౌలింగ్ గణాంకాలని చెప్పవచ్చు. నోర్జెస్థానంలో ఎవరిని రీప్లేస్‌చేయాలనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదనిఢిల్లీకేపిటల్స్ వెల్లడించింది. ప్రస్తుతానికి ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌కోసం అందుబాటులో ఉన్న వనరులనే వినియోగిస్తామని తెలిపింది. తర్వాత నోర్జెస్థానాన్ని భర్తీచేస్తామని తెలిపింది. కుటుంబపరమైన అత్యవసర కారణాలతో ఆతను జట్టుకు అందుబాటులో ఉంవడటం లేదని, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని తెలిపింది.

# క్రూడాయిల్ ధరలు పైపైకి

**ముంబై, మే 6:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 75.37 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదైంది. 71.32 డాలర్ల వద్ద ట్రేడింగ్ రికార్డయింది. ఈ రెండు చోట్ల మూడుశాతం మేర పెరుగుదల కనిపించింది. ఇదే వేగం ముందు కూడా ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను నమోదు చేశాయి. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా ఉండగా, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 వద్ద నమోదైంది. డీజిల్ ధర ఉ.94.28గా ఉంది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03గా ఉండగా, డీజిల్ ధర రూ.92.76గా ఉంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63గా ఉండగా, డీజిల్ ధర రూ.94.24గా ఉంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94గా ఉండగా, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57గా ఉండగా, డీజిల్ ధర రూ.89.76గా ఉంది. విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110,48గా ఉండగా, డీజిల్ ధర రూ.98.38గా ఉంది. అహ్మదాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.96.63గా ఉండగా, డీజిల్ ధర రూ.92.38గా ఉంది. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్‌ధర రూ.109.66గా ఉండగా, డీజిల్ ధర రూ.97.82గా ఉంది. పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24గా ఉండగా, డీజిల్ ధర రూ.94.04గా ఉంది. తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87గా ఉండగా, డీజిల్ ధర రూ.96.67గా ఉంది. నోయిడాలో పెట్రోల్ ధర రూ.96.79గా ఉండగా, డీజిల్ ధర రూ.89.96గా ఉంది. గురు గావ్‌లో పెట్రోల్ ధర రూ.97.18గా ఉండగా, డీజిల్ ధర రూ.90.05గా ఉంది. చండీగఢ్‌లో పెట్రోల్‌ధర రూ.96.20గా ఉండగా, డీజిల్ ధర రూ.84.26గా ఉంది.




# హెచ్‌డిఎఫ్‌సికి 675 కొత్త బ్రాంచ్‌లు

**ముంబై, మే 6:** ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు తాజాగా గుడ్‌న్యూస్ అందించింది. బ్యాంకు బ్రాంచులను మరింత విస్తరిస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి వెల్లడించింది. పాక్షిక పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోబ్యాంకు బ్రాంచులను ప్రారంభించనున్నట్లు తెలిపింది. దీని వల్ల హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మరింత మంది కస్టమర్లకు చేరువ అవుతుందని పేర్కొంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుగా కొనసాగుతూ వస్తున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు దేశవ్యాప్తంగా మరో 675 బ్యాంకు బ్రాంచులను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వచ్చే 12 నుంచి 14 నెలల కాలంలో ఈ బ్యాంకు బ్రాంచులు అన్నీ అందుబాటులోకి వాస్తాయని తెలిపింది. దీంతో బ్యాంకు బ్రాంచుల సంఖ్య పాక్షిక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 5వేలకు చేరువ అవుతుందని పేర్కొంది. మార్చి 31 నాటికి చూస్తే, బ్యాంకు మొత్తం బ్రాంచుల్లో పాక్షిక పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్రాంచుల వాటా 52 శాతంగా ఉంది. బ్యాంకు బిజినెస్‌ను మరింత పెంచుకోవాలనే లక్ష్యంతో బ్యాంకు ఈ విధంగా కొత్త బ్రాంచులను ప్రారంభిస్తోంది. డిపాజిట్లు, అడ్వాన్స్‌లను మరింత పెంచుకోవాలని బ్యాంకు భావిస్తోంది. అందుకే గ్రామీణ ప్రాంతాలు, పాక్షిక పట్టణాలు లక్ష్యంగా ముందుకువెళ్తోంది. రైతులు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్ సహా అన్ని వర్గాల వారికి మెరుగైన ప్రీమియం బ్యాంకింగ్ సేవలు అందించనుంది. వచ్చే యేడాది కాలంలో ఏకంగా లక్ష మంది కొత్త కస్టమర్లను ఈ ప్రాంతం నుంచి పొందాలని బ్యాంకు లక్ష్యంగా నిర్దేశించుకుంది. మెట్రో నగరాలు, టైర్ 1 పట్టణాలు కాకుండా చాలా మంది జీవిస్తున్నారని, వీరందరూ కూడా మెరుగైన బ్యాంకింగ్ సేవలు కోరుకుంటున్నారని బ్యాంకు పేర్కొంటోంది. అందుకే బ్యాంకు సేవలను మరిన్ని ప్రాంతాలకు విస్తరించుకుంటూ వెళ్తున్నామని తెలిపింది. కస్టమర్లకు రుణాల నుంచి పలు రకాల సేవలు అందిస్తామని పేర్కొంది. రైతులకు అగ్రిటెక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపింది. గోల్డ్ లోన్స్‌పై ప్రాసెసింగ్ ఫీజు మాఫీ సహా ఇతర రకాల బెనిఫిట్స్ పొందవచ్చని వివరించింది.




# వాణిజ్యం

## పేటిఎంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**ముంబై, మే 6:** ప్రముఖ ఆన్‌లైన్ చెల్లింపుల ప్లాట్‌ఫారమ్ పేటిఎం తన కొత్త టెక్ ప్లాట్‌ఫారమ్‌లో కృత్రిమ మేధస్సును (ఏఐ) ఉపయోగించనుంది. మోసాలను గుర్తించడం, కస్టమర్ కేర్ సర్వీస్‌లను మెరుగుపరచడం వంటి వాటి కోసం జనరేటివ్ ఏఐను వాడనున్నట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ శేఖర్ శర్మ తెలిపారు. గత యేడాది కాలంగా దీని కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, మా వ్యాపారాన్ని మరిన్ని కొత్తపుంతలు తొక్కించడానికి, అలాగే టెక్ట్స్, ఆడియో, వీడియో, కోడ్ మొదలైన వాటిని విశ్లేషించడం వంటి నిర్దిష్ట విధులను నిర్వహించడానికి, వివిధసమస్యల పరిష్కారానికి ఇది సహాయపడుతుందని అన్నారు. కొత్త టెక్ ప్లాట్‌ఫారమ్ పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేయబడిందని, ప్రస్తుత లావాదేవీల సంఖ్య కంటే 10 రెట్లు నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని కంపెనీ ఎగ్జి క్యూటివ్‌లు పేర్కొన్నారు. పేటిఎం ఆదాయం మార్చి త్రైమాసికంలో 52 శాతం పెరిగి రూ.2,335 కోట్లకు చేరుకోగా, నష్టం రూ.763 కోట్ల నుంచి రూ.168 కోట్లకు తగ్గింది. చెల్లింపుల సేవల ఆదాయం 41శాతం పెరిగి రూ.1,467 కోట్లకు చేరుకుంది. స్థూల వ్యాపార విలువ 2023 ఆర్థిక సంవత్సరం నాలుగవ త్రైమాసికంలో 40శాతం పెరిగి రూ.3.62 లక్షల కోట్లకు చేరుకుంది.

# గోఫస్ట్ రికవరీకి 'వాడియా' ప్లాన్?

**ముంబై, మే 6:** దేశీయ విమానయాన రంగంలో లోకాస్ట్ బడ్జెట్ క్యారియర్ గో ఫస్ట్ అకస్మాత్తుగా దివాలా ప్రక్రియకు వెళుతున్నట్లు ప్రకటించింది. అయితే ఈ క్రమంలో యజమాని వాడియా గ్రూప్ బ్యాంకులతో వన్-టైమ్ సెటిల్‌మెంట్‌కు ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఏ రుణంపై కూడా విమాన సంస్థ డిఫాల్ట్ కాలేదు కాబట్టి తాజా సెటిల్‌మెంట్ ప్రణాళిక ద్వారా భారీగా తగ్గింపును పొందవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గో ఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా దివాలా పిటిషన్ పరిష్కారం కోసం మాత్రమేనని, ప్రమోటర్ వాడియా గ్రూప్ ఎయిర్‌లైన్ నుంచి నిష్క్రమించడం లేదని చెప్పారు. 17 యేళ్లకుపైగా విమానాలను నడుపుతున్న గో ఫస్ట్, సెక్షన్ 7, సెక్షన్ 9కి బదులుగా సెక్షన్ 10 కింద ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ (ఐబిసి) పిటిషన్ దాఖలు చేసింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ వ్యవహారంలో తమ ప్రమేయం ఉండదని స్పష్టం చేసింది. ఎన్‌సిఎల్‌టి దీనిని పరిష్కరిస్తుందని తెలిపింది. సంచలన నిర్ణయంతో మార్చి 2న తన విమానాలను తాత్కాలికంగా రెండు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అయితే ఈ గడువును కంపెనీ క్రమంగా పెంచుకుంటూ పోతోంది. ఈ క్రమంలో ఈ నెల 12 వరకు విమానాలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. టిక్కెట్లు కొన్న ప్రయాణికులకు డబ్బు పూర్తిగా రిఫండ్ చేస్తామని వెల్లడించింది. ప్రతి రోజూ 180-185 ఫ్లైట్లను నడుపుతూ 30వేల మందిని గమ్యస్థానాలకు చేర్చేది. ఇంజిన్ల సప్లై కారణాలతో 28 విమానాలను ఇప్పటికే గ్రౌండ్ చేసింది. ఈయేడాది ఆగస్టు లేదా సెప్టెంబరు నాటికి విమానయాన సంస్థ కార్యకలాపాలు తిరిగి ప్రారంభించవచ్చని అంచనా వేస్తోంది. అయితే భారత విమానయాన చరిత్రను ఒకసారి గమనిస్తే, గ్రౌండింగ్ తర్వాత ఏ విమానయాన సంస్థ కూడా కార్యకలాపాలను తిరిగి ప్రారంభించిన దాఖలాలు లేవు. దీనికి ముందు జెట్ ఎయిర్‌వేస్ కంపెనీని తిరిగి పునరుద్ధరించాలని సుదీర్ఘంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అవి కార్యరూపం దాల్చడం లేదు.




# కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, మే 6:** గత మూడు, నాలుగు రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధరలు శనివారం క్షీణించాయి. 10 గ్రాముల 22 క్యారెట్లకు రూ.700, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.760మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.56,500లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,640గా ఉంది. ఢిల్లీలో 10గ్రాములు 22 క్యారెట్లకు రూ.56,650గా ఉండగా, 24క్యారెట్లు రూ.61,790గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, అనంతపురం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,500లుగా ఉండగా, 24క్యారెట్లు రూ.61,640గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,500లుగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,640గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరుచ్చి, తిరునవ్వేలలో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.56,920గా ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా ప్రతికూల ప్రభావాల నేపథ్యంలో ఇటీవల కాలంలో బంగారం ధరలకురెక్కలు వచ్చాయి. ఇక ఈ ధరలు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



# పాక్‌కు ఐఎంఎఫ్ షాక్

**ఇస్లామాబాద్, మే 6:** దాయాది పాకిస్థాన్ ఐఎంఎఫ్ సహాయం కోసం పడరాని పాట్లు పడుతోంది. దీంతో అక్కడి ప్రజలు ఎన్నడూ లేని విధంగా ధరల భారాన్ని మోస్తున్నారు. కరెంటు, ఇంధనం నుంచి ఆహారపదార్థాల వరకు అన్నింటి ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతూ పోతోంది. ఈ పరిస్థితుల్లో అప్పు పొందేందుకు ఐఎంఎఫ్ పెట్టిన షరతులకు పాక్ తలొగ్గింది. ఈ క్రమంలో ఇప్పటికే అంగీకరించిన రుణ సదుపాయం కింద నిధులను విడుదల చేయడానికి ప్రపంచ ఆర్థిక సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడానికి అన్ని షరతులను నెరవేర్చినట్లు నగదు కొరత ఉన్న పాకిస్థాన్ ప్రభుత్వ వాదనను ఐఎంఎఫ్ తిరస్కరించింది. షరతులను నెరవేర్చితే 6 బిలియన్ డాలర్లను అందించడానికి ఒప్పందంపై 2019లో సంతకం చేసిన విషయం విదితమే. రుణం పొందాలంటే పాక్ అన్ని ఫార్మాలిటీలను పూర్తి చేయాలని ఐఎంఎఫ్ పట్టుబట్టింది. అయితే పాక్ ప్రధాని, ఆర్థిక మంత్రి మాత్రం తాము ఒప్పందానికి అసవరమైన అన్ని షరతులను నెరవేర్చామని, రుణాన్ని వాయిదా వేయడానికి ఎలాంటి కారణాలు లేవంటూ పదేపదే చెబుతున్నారు. అయితే పాక్ ప్రభుత్వం చేసిన ప్రకటనను ఐఎంఎఫ్ మాత్రం నిరాకరిస్తూ తాజాగా ప్రకటన వెలువరించింది. ఈ యేడాది జూన్ నాటికి ఫైనాన్సింగ్ అంతరాన్ని పూడ్చేందుకు పాకిస్థాన్‌కు 6 బిలియన్ డాలరులన అవసరమని పాక్ ఆర్థిక మంత్రి చెప్పారు. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, యునైటెడ్, అరబ్ ఎమిరేట్స్ 3 బిలియన్ డాలర్లు అందచేస్తామని ఇప్పటికే దాయాదికి హామీ ఇచ్చాయి. అయితే మిగిలిన రుణాన్ని పొందడానికి ఎలాంటి హామీ లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో రుణాలు, రుణ వడ్డీలకు మాత్రమే పాక్ ఏకంగా 4 బిలియణ్ డాలర్లను చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది. మరోపక్క విదేశీ మారక నిల్వలు వేగంగా కరిగిపోవడం పాకిస్థాన్‌ను పతనం అంచుకు నెడుతోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at E-29,30,31,Industrial Estate, A.K.Nagar, Nellore-524 004 . Ph: 2348108 Fax: 2348106, Editor :* Damerla Sai Baba,*Responsible for selection of news under the PRB Act,RNI NO: APTEL/2003/10109,Postal Licence no.PLG/RNP/36/12-14.